తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
ప్రజాజ్యోతి తెలంగాణ గురువారం 08-03-2024 పేజీల్-12

### 75శాతం గ్రామీణ కుటుంబాలకు

# మంచినీటి కనెక్షన్లు

### భారీ మైలురాయిని చేరుకున్నామన్న కేంద్రమంత్రి

న్యూఢిల్లీ,మార్చి7: దేశంలోని 75 శాతం గ్రామీణ కుటుంబాలకు కుళాయి కనెక్షన్లు అందించామని కేంద్ర జలశక్తి శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ గురువారం వెల్లడించారు. దీనిని 'భారీ మైలురాయి'గా పేర్కొన్న షెకావత్, లక్ష్య సాధన కోసం కృషి చేస్తున్న అన్ని రాష్ట్రాలను అభినందించారు. ఈ దిశగా 75శాతం గ్రామాలను చేరుకున్నాం. ఇది మా ప్రయాణంలో ఒక పెద్ద మైలురాయి. ప్రతి ఇంటికి స్వచ్ఛమైన

మిగతా 2లో..




# పాతబస్తీ మెట్రోకు నేడు శంకుస్థాపన

### సిఎం రాకతో భారీగా ఏర్పాట్లు చేసిన అధికారులు

హైదరాబాద్,మార్చి7: పాతబస్తీ ప్రజలు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న మెట్రోరైలు పనులకు మోక్షం కలగనుంది. ఆ పనులకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి శుక్రవారం శంకుస్థాపన చేయనున్నారు. ఈమేరకు ఫారూఖ్‌నగర్ వద్ద బల్దియా, విద్యుత్, మెట్రోరైలు అధికారులు, పోలీసులు ఏర్పాట్లు చేపట్టారు. విద్యుత్ సరఫరాలో అంతరాయం కలగకుండా అదనపు ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేశారు. సీఎం వచ్చే దారిలో జీహెచ్ఎంసీ అధికారులు డివైడర్‌కు రంగులు, రోడ్లకు మరమ్మతులు చేయిస్తున్నారు. దక్షిణ మండలం డీసీపీ సాయి చైతన్య, అడిషనల్ డీసీపీ షేక్ జహంగీర్, ఫలక్‌నుమా ఏసీపీ బి.యాదగిరి స్వామి, ఇన్‌స్పెక్టర్ ఆదిరెడ్డి, ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ రఘునాథ్ బందోబస్తును పర్యవేక్షిస్తున్నారు. ముఖ్యమంత్రి అయిన తర్వాత గ్రేటర్‌లో తొలిసారిగా సీఎం రేవంత్‌రెడ్డి ప్రాజెక్టుల ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేయనున్నారు. ఈనేపథ్యంలో గ్రేటర్ కాంగ్రెస్ నాయకులు భారీ ఏర్పాట్లు చేశారు. మ.12.30 గంటలకు సికింద్రాబాద్‌లో ఎలివేటెడ్ కారిడార్ పనులకు, 1.30 గంటలకు బంజారాహిల్స్‌లో

మిగతా 3లో..

# పాలమూరు వెనకబాటుకు కాంగ్రెస్, టిడిపిలే కారణం

**చంద్రబాబు పాపాలు, కాంగ్రెస్ లోపాలే శాపాలు**

**పెండింగ్ ప్రాజెక్టులను రన్నింగ్ ప్రాజెక్టులు చేసిన కేసీఆర్**

**రేవంత్ తీరుపై మండిపడ్డ ఎమ్మెల్యే హరీష్‌రావు**



సంగారెడ్డి,మార్చి7: మహబూబ్‌నగర్ వెనుకబాటుతనానికి నాటి టీడీపీ, కాంగ్రెస్ పాలనే కారణమని సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. సీఎం రేవంత్ తిట్టాల్సి వస్తే తన గురువు చంద్రబాబును తిట్టాలని, కాంగ్రెస్ పార్టీ చేసిన మోసాలను నిందించాలన్నారు. చంద్రబాబు పాపాలు, కాంగ్రెస్ పార్టీ లోపాలు పాలమూరు పాలిట శాపాలుగా మారాయని విమర్శించారు. పాలమూరు వేదికగా సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను ఖండించారు. సంగారెడ్డిలో పార్టీ నాయకులతో కలిసి హరీశ్ రావు మీడియాతో మాట్లాడారు. పాలమూరు వలసలకు కారణం టీడీపీ, కాంగ్రెస్‌లేనన్నారు. గత పార్టీలు ప్రాజెక్టుల పేర్లు మార్చారు తప్ప పనులు పూర్తి చేయలేదని చెప్పారు. కాంగ్రెస్ పాలనలో పాలమూరు ప్రాజెక్టులను పెండింగ్ ప్రాజెక్టులుగా మార్చారని విమర్శించారు. ఆ పెండింగ్ ప్రాజెక్టులను కేసీఆర్ రన్నింగ్ ప్రాజెక్టులు గా మార్చారని చెప్పారు. పాలమూరును పచ్చబడేలా చేసింది కేసీఆరేనని స్పష్టం చేశారు. పాలమూరుకు మళ్లీ వలసలు తిరిగొచ్చాయన్నారు. 2014కు ముందు పాలమూరు ఎలా ఉండేది.. ఇప్పుడెలా ఉందని ప్రశ్నించారు.

మిగతా 2లో..

# 15నుంచి ఒంటిపూట బడులు

### 18నుంచి టెన్త్ పరీక్షలు

### ఉత్తర్వులు జారీచేసిన ప్రభుత్వ విద్యాశాఖ

హైదరాబాద్,మార్చి7: వేసవి తీవ్రత పెరుగుతున్నందున ఈ నెల 15 నుంచి ఒంటి పూట బడులు నిర్వహించాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు పాఠశాల విద్యాశాఖ ఉత్తర్వులు జారీ చేసింది. మార్చి 15 నుంచి ఏప్రిల్ 23 వరకు అంటే విద్యా సంవత్సరం ముగిసే వరకు రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు, ఎయిడెడ్ పాఠశాలల్లో ఒంటి పూట బడులు

మిగతా 3లో..



# ధరణి సమస్యలకు ప్రత్యేక ప్రాధాన్యత

**స్పెషల్‌డ్రైవ్ ద్వారా పరిష్కారానికి కృషి**

**మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడి**

హైదరాబాద్,మార్చి7: 'ధరణి' సమస్యలు పరిష్కరించేందుకు తమ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. గత ప్రభుత్వం ఎంతో హడావిడిగా ఎలాంటి అధ్యయనం చేయకుండా ధరణి పోర్టల్‌ను తీసుకొచ్చిందని ఆక్షేపించారు. 2,46,536 దరఖాస్తులు

మిగతా 2లో..



### కేంద్రమంత్రి జోషితో

# భట్టి భేటీ

### తాడిచర్ల బొగ్గు గనుల అనుమతులపై చర్చ

న్యూఢిల్లీ,మార్చి7: ఢిల్లీ పర్యటనలో భాగంగా కేంద్ర బొగ్గు గనుల మంత్రి ప్రహ్లాద్ జోషిని తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క కలిశారు. కేంద్ర అనుమతి లేక ఎన్నో ఏళ్లుగా పెండింగ్‌లో తాడేపల్లి సెకండ్ బ్లాక్ అంశాన్ని ఆయన దృష్టికి తీసుకెళ్లారు. తాడిచర్ల-2 కోల్ బ్లాక్ కి అప్రూవల్‌పై కేంద్రం సానుకూలంగా స్పందించడం శుభవార్త అన్నారు డిప్యూటీ సీఎం. తాడిచెర్ల రెండో బ్లాక్‌లో 5 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తికి అవకాశం వుందన్నారు భట్టి విక్రమార్క. సింగరేణికి, రాష్ట్రానికి ఇది ప్రయోజనమన్నారు. ఒడిషాలోని నైని కోల్ బ్లాక్‌లో తెలంగాణకు కేటాయింపులు చేసినప్పటికి అందుకు సంబంధించి ఆపరేషన్స్ ఇంకా మొదలు కాలేదు. ఆ విషయంలో కూడా కేంద్రమంత్రి ప్రహ్లాద్ జోషి సానుకూలంగా స్పందించారన్నారు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క. అటు కేంద్ర విద్యుత్ మంత్రి

మిగతా 2లో..



# శివరాత్రి వేడుకలకు సర్వం సిద్ధం

మెయిన్ పేజీ తరువాయి..

ఏడుపాయలలో జాతర కన్నుల పండువగా నిర్వహిస్తారు. మూడు రోజులపాటు పెద్దఎత్తున జరిగే ఈ జాతరను ప్రభుత్వం రాష్ట్ర ఉత్సవంగా నిర్వహిస్తోంది. ఏడుపాయలలోని ఆలయం ఏడాది పొడుగునా నిత్యం దీపధూప నైవేద్యాలతో అలరారుతోంది. మంజీరా ఏడుపాయల్లో ఓ పాయ ఒడ్డున రాతిగుహలో వనదుర్గామాత కొలువై ఉంది. నల్లసరపు రాతితో చెక్కి, కొట్టొచ్చినట్టుండే అమ్మ రూపం ఆకట్టుకుంటుంది. భక్తుల సౌకర్యార్థం జాతర ప్రాంగణంలో మొత్తం పది చోట్ల జల్లు స్నానాలకు ఏర్పాట్లు చేశారు. మహాశివరాత్రి మరుసటి రోజు సంప్రదాయం ప్రకారం వందకుపైగా ఎద్దుల బండ్లు, గుమ్మటాల బండ్లను జాతర ప్రాంగణంలో ఊరేగిస్తారు. ఈ బండ్ల ఊరేగింపు రసరమ్యంగా సాగుతుంది. మూడో రోజు రథోత్సవంతో ఉత్సవాలు ముగుస్తాయి. రాష్ట్ర ఉత్సవం కావడం, లక్షలాదిగా భక్తులు తరలిరానుండడాన్ని దృష్టిలో ఉంచుకుని జిల్లా అధికార యంత్రాంగం విస్తృత ఏర్పాట్లు చేసింది. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేసారు. గలగలపారే మంజీరా నదీ పాయల్లో పుణ్యస్నానాలు చేసి, కోరిన కోర్కెలు తీర్చే శక్తిగా కీర్తించే వనదుర్గామాతను దర్శించుకుని తరిస్తారు. దుర్గామాత ఆలయం ముందు జల్లు స్నానాలకోసం ఏర్పాటు చేసిన పైపులకు మరమ్మతులు చేయించి నీటి సరఫరా కోసం మోటార్లు బిగించారు. తాగునీటి వసతి, మరుగుదొడ్ల సౌకర్యాన్ని గ్రామీణ నీటి సరఫరా విభాగం ఆధ్వర్యంలో చేపట్టారు. భక్తులు పెద్దసంఖ్యలో తరలిరావడాన్ని దృష్టిలో ఉంచుకుని జాతర ప్రాంగణంలో తాత్కాలిక మరుగుదొడ్లను ఏర్పాటు చేసారు. లక్షల్లో భక్తులు వచ్చే అవకాశం ఉండడంతో ప్రాంగణంలో పరిశుభ్రత నెలకొల్పేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టారు. చెత్త ఎక్కడ పడితే అక్కడ వేయకుండా ఉండేందుకు చెత్తకుండీలు ఏర్పాటు చేసారు. తక్షణమే తగిన వైద్య సేవలు అందించేందుకు వీలుగా ఒక ప్రధాన శిబిరంతోపాటు పది చోట్ల వైద్య శిబిరాలు ఏర్పాటు చేసారు. ఏడుపాయలకు హాజరయ్యే భక్తులకు ఇబ్బందులు రాకుండా చర్యలు చేపట్టినట్లు ఆలయ కమిటీ తెలిపింది. మహిళలు బట్టలు మార్చుకోవడానికి తాత్కాలికంగా షెడ్లను ఏర్పాటు చేస్తామన్నారు. భక్తులకు క్యూలైన్లలో తాగు నీటిని అందించడానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. సికింద్రాబాద్, నారాయణఖేడ్, జహీరాబాద్, హైదరాబాద్ తదితర ప్రాంతాల నుంచి వచ్చే భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక బస్సులను ఆర్టీసీ వారు ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. కొమురవెల్లి మల్లికార్జునస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మహాశివరాత్రి నాడు ఆలయం తరఫున నిర్వహించే 'పెద్దపట్నం' ప్రత్యేక ఆకర్షణ కానుంది. ఈ వైవిధ్య పూజా కార్యక్రమం తెలంగాణకు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది.దీనికోసం భారీగా భక్తులు తరలిరానున్నారు. పట్నం' అంటే స్వామికి కల్యాణం చేయడం. హిందూ సంప్రదాయం ప్రకారం పెళ్లికి ముందు 'పోలు' (బియ్యంతో పోయడం) కార్యక్రమాన్ని కొమురవెల్లిలో వీరశైవ ఆగమశాస్త్ర ప్రకారం నిర్వహిస్తారు. ఆలయం వద్ద 'పట్నం' వేయడమంటే స్వామికి కల్యాణం చేసినట్లుగా భక్తులు భావిస్తారు. శివరాత్రి నాటి అర్ధరాత్రి పంచవర్ణాలతో పెద్దపట్నం వేస్తారు. దాదాపు 50 గజాల వైశాల్యంతో వేసే ఈ ముగ్గును వివిధ ఆకారాలతో 42 వరుసలతో వేస్తారు. 3 గంటల పాటు 20 మంది ఒగ్గు పూజారులు, కళాకారులు దీనికోసం శ్రమిస్తారు. క్వింటాళ్ల కొద్దీ పసుపు, కుంకుమ, తంగేడు ఆకులతో తయారైన చూర్ణం, బియ్యపు పిండిని వినియోగిస్తారు. పట్నం వేయడం పూర్తయ్యాక ఆలయ అర్చకులు స్వామి ఉత్సవ విగ్రహాలను ఊరేగింపుగా తీసుకొచ్చి పెద్దపట్నం వద్ద నిలిపి, పూజలు నిర్వహిస్తారు. అక్కడే స్వామి కల్యాణం నిర్వహిస్తారు. గతంలో ఆలయం ముందు గంగరేణి చెట్టు వద్ద పట్నం వేసేవారు. రెండేళ్లుగా తోటబావి వద్ద నిర్మించిన కల్యాణ వేదికపై ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. అందంగా, ఆకర్షణీయంగా పంచ రంగుల చూర్ణం (పొడి)తో ముగ్గు (పట్నం) పరుస్తారు.మొదట ఉత్సవ విగ్రహాలతో అర్చకులు పెద్దపట్నం దాటుతారు. ఆ సమయంలో పసుపు పులుముకున్న పరిసరాలన్నీ శుభమస్తు అని దీవించినట్లుగా బంగారువర్ణాన్ని అద్దుకుంటాయి.

కాకతీయుల కళావైభవానికి, భక్తి పారవశ్యానికి నిలయం హన్మకొండ వేయి స్తంభాల దేవాలయంలో శివరాత్రి వేడుకలు వైభవంగా నిర్వహిస్తారు. ఇక్కడ శివరాత్రి ఉత్సవ వేడుకల ఏర్పాట్లు చురుకుగా సాగుతున్నాయి. భక్తి భావంతో పాటు ఆలయంలో శిల్పకళ ఉట్టిపడుతుంది. వేయి స్తంభాల దేవాలయాన్ని త్రికూటాలయంగా పిలుస్తారు. వేయి స్తంభాల పేరుతో నిర్మితమైన ఆలయ వైభవం నేటికి కొనసాగుతుంది. ఈ దేవాలయంలో శివలింగాన్ని రుద్రేశ్వర స్వామిగా కొలుస్తారు. అంతేకాదు వేయిస్తంభాల దేవాలయానికి మరో విశిష్టత ఉంది. శివరాత్రికి ఇక్కడ ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తారు. వేలాదిగా భక్తులు స్వామి వారిని అభిషేకిస్తారు. దీంతో ఇక్కడ శివునితోపాటు విష్ణుమూర్తి, సూర్య భగవానుడు కొలువుదీరాడు. 850 ఏళ్ల ఘనచరిత కలిగి దేశంలోనే ప్రముఖ పర్యాటక ప్రాంతాల్లో ఒకటిగా గుర్తింపు పొందిందీ ఆలయం. క్రీ.శ. 1163లో కాకతీయుల రాజు రుద్రదేవుడి హయాంలో వేయిస్తంభాల ఆలయాన్ని నిర్మించారు. వేయి స్తంభాలతో ఆలయంతో పాటు ఆలయానికి ఎదురుగా కళ్యాణ మండపాన్ని అత్యంత సుందరనీగా తీర్చిదిద్దారు. కాకతీయులు శివభక్తులు కావడంతో వేయిస్తంభాల దేవాలయంలో భారీ ఆకారంలో ఉన్న శివలింగాన్ని ప్రతిష్టించారు. శైవ క్షేత్రాల్లో సాధారణంగా శివునికి, శివలింగానికి ఎదురుగా నందీశ్వరుడు ఉంటారు. కానీ వేయిస్తంభాల దేవాలయంలో బిన్నంగా సూర్యభగవానుడు కొలువై ఉంటారు. ఈ ఆలయం మరో విశిష్టతను కల్గిఉంది. హరిహర వేదాలు రాకుండా ఆలయానికి త్రికూటాలయంగా నామకరణం చేసి శివునికి ఎడమై వైపున విష్ణుమూర్తిని, ఎదురుగా సూర్యభగవానున్ని ప్రతిష్టించారు. విష్ణుమూర్తి కి నిత్యకళ్యాణం మచ్చతోరణం అన్నట్లు నిత్యపూజలు జరుగుతాయి కాబట్టి విష్ణుమూర్తికి ఎదురుగా నందీశ్వరుడి విగ్రహం విగ్రహం వెనకాల కళ్యాణమండపం నిర్మించారు. ఇక్కడ శివునితోపాటు విష్ణుమూర్తి, సూర్యభగవానుడు నిత్య పూజలు అందుకోనేవారు. ఆలయంలోని శివలింగంపై ఉదయం 5 గంటల



30 నిమిషాలు 6 గంటల మధ్యలో సూర్యకిరణాలు నేరుగా పడతుంటాయి. మహాశివరాత్రి సందర్భంగా నగరంలోని పలుప్రాంతాల నుంచి కీసరగుట్ట, ఏడుపాయల, బీరంగుట్ట జాతరలకు 340 ప్రత్యేక బస్సులను గ్రేటర్ ఆర్టీసీ నడుపుతోంది. గురువారం నుంచి ఆదివారం వరకు ఈ నదుపాయం ఉంటుందని, ఒక్కో ప్రాంతానికి ఓ ప్రత్యేకాధికారిని నియమించామని గ్రేటర్ ఆర్టీసీ ఈడీ వెంకటేశ్వర్లు తెలిపారు. అఫ్జల్‌గంజ్, తార్నాక, ఈసీఐఎల్, కుషాయిగూడ, కీసర విలేజ్ పాయింట్స్ నుంచి కీసరగుట్టకు నడిపే స్పెషల్ ఆపరేషన్స్ ఇన్‌చార్జిగా కాచిగూడ డీఎం (9959226145), రాజేంద్రనగర్ (9959226147) డీఎంలను నియమించారు. రెజిమెంటల్ బజార్, సికింద్రాబాద్ స్టేషన్ నుంచి కీసరగుట్టకు నడిచే బస్సులకు కంటోన్మెంట్ డిపో మేనేజర్ (9959226143), అమ్ముగూడ, యాప్రాల్, వెంకటాపురం పాయింట్ల నుంచి కీసరగుట్టకు హకీంపేట డీఎం (9959226144), ఉప్పల్ ఎక్స్‌రోడ్ నుంచి కీసరగుట్టకు నడిపే బస్సులకు చంగిచర్ల డీఎం (7893088433) ఇన్‌చార్జీలుగా వ్యవహరిస్తారు. గ్రేటర్‌తో పాటు పలుప్రాంతాల నుంచి కీసరగుట్టకు వచ్చే భక్తుల కోసం ఆర్టీసీ కీసరగుట్టలో ఎంక్వైరీ కౌంటర్‌ను ఏర్పాటు చేస్తోంది. మూడు షిఫ్ట్‌ల్లో ప్రయాణికులకు బస్సుల వివరాలు తెలిపేందుకు సిబ్బందిని నియమించనుంది. ప్రత్యేక బస్సుల వివరాల కోసం కోఠి (9959226160), రేతిఫైల్ బస్‌స్టేషన్ (9959226154)లలోని కమ్యూనికేషన్ సెంటర్లలో సంప్రదించవచ్చని ఆర్టీసీ అధికారులు సూచిస్తున్నారు. వేములవాడలో శివరాత్రి వేడుకలు ఘనంగా నిర్వహిస్తారు. ఏటా శిరాత్రి జాగారం కోసం వేలాదిగా భక్తులు తరలివస్తారు. వారి కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నట్లు ఇవో తెలిపారు. అలాగే రాజన్నను దర్శించుకునే భక్తులు రాజన్న ప్రసాదాలపై అంతే మక్కువ చూపుతారు. మహాశివరాత్రి జాతరకు రాష్ట్రం నుంచే కాకుండా ఇతర రాష్ట్రాలనుంచి మూడు నుంచి నాలుగు లక్షల మంది వస్తారన్న అంచనాలో అధికార యంత్రాంగం ఉంది. భక్తులకు రాజన్న లడ్డూ ప్రసాదం అందించేందుకు ఇప్పటి నుంచే ఏర్పాట్లు చేస్తున్నారు. పెద్ద ఎత్తున లడ్డూ ప్రసాదాన్ని అందుబాటులో ఉంచేందుకు చర్యలు తీసుకుంటున్నారు. అవసరమైన లడ్డూలు సిద్ధం చేసి ఉంచుతామని, ఇవో పేర్కొన్నారు. మహాశివరాత్రి జాతరకు వచ్చే భక్తులకు స్వామివారి ప్రసాదం అందుబాటులో ఉండేందుకు ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేస్తున్నారు.

# పాలమూరు వెనకబాటుకు కాంగ్రెస్, టిడిపిలే కారణం

మొదటిపేజీ తరువాయి..

పాలమూరును ఆనాడు చంద్రబాబు దత్తత తీసుకున్నారని, పదేండ్లు అధికారంలో ఉన్నా చంద్రబాబు పాలమూరుకు చేసిందేమీ లేదన్నారు. పాలమూరు కరువుతో కాంగ్రెస్, టీడీపీలు రాజకీయాలు చేశాయని విమర్శించారు. తాము పాలమూరు ప్రాజెక్టుకు అనుమతులు సాధించామని, కాలువలు తవ్వాలని ప్రభుత్వానికి సూచించారు. పోతిరెడ్డిపాడు నుంచి వైఎస్ రాజశేఖర్ రెడ్డి నీళ్లు తీసుకెళ్తుంటే రేవంత్ మాట్లాడలేదని విమర్శించారు. నాడు జలయజ్ఞాన్ని ధనయజ్ఞంగా మార్చారని ఆరోపించారు. 30 ఏండ్లలో కల్వకుర్తి ఆయకట్టు కిద 13 వేల ఎకరాలకు నీళ్లిచ్చారని, బీఆర్ఎస్ హయాంలో అదే కల్వకుర్తి కింది 3 లక్షల 7 వేల ఎకరాలకు సాగునీరు అందించామని చెప్పారు. నెట్టంపాడు కింద ఆనాడు 2700 ఎకరాలకు నీరివ్వగా, మహబూబ్ నగర్ జిల్లాలో తారు 6 లక్షల 50 వేల ఎకరాలకు నీళ్లిచ్చామని తెలిపారు. కాంగ్రెస్, టీడీపీ హయాంలో పాలమూరు నుంచి ప్రజలు వలసలు వెళ్లారని, కేసీఆర్ పాలనలో వలసలు వెళ్లిన ప్రజలు పాలమూరుకు తిరిగి వచ్చారని చెప్పారు. సాగు, తాగునీరు, విద్య, వైద్య రంగాల్లో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాను ముందుకు తీసుకెళ్లామన్నారు. ఉమ్మడి పాలనలో ఒక్క మెడికల్, నర్సింగ్ కాలేజీ ఇవ్వలేదని, కానీ తాము పాలమూరు జిల్లాలో ఐదు మెడికల్ కాలేజీలు, టీచింగ్ దవాఖానలు ఇచ్చామని గుర్తుచేశారు.

సీఎం రేవంత్ రెడ్డి తన పౌరుషాన్ని పాలనలో చూపెట్టాలని ఎద్దేవాచేశారు. ఇంకా ప్రతిపక్షంలో ఉన్నట్టే నోటికొచ్చినట్లు మాట్లాడొద్దని సూచించారు. కేసీఆర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేయడం మానుకోవాలని హితవుపలికారు. కేసీఆర్ కిట్లు తెస్తే.. రేవంత్ రెడ్డి తిట్లలో పోటీ పడుతున్నారని విమర్శించారు. తన ఎత్తు గురించి కూడా రేవంత్ అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని, తాను కూడా ఆయన ఎత్తు గురించి మాట్లాడగలనని.. కానీ తనకు విలువలు ఉన్నాయని చెప్పారు. ఎవరెంత ఎత్తు ఉన్నారో ప్రజలకు అవసరం లేదని వెల్లడించారు.

## 75శాతం గ్రామీణ కుటుంబాలకు మంచినీటి కనెక్షన్లు

మొదటిపేజీ తరువాయి..

కుళాయి నీటిని అందించాలనే ప్రధానమంత్రి మోదీ కల సాకారం అయ్యే రోజు దగ్గర్లోనే ఉంది. కల సాకారం చేసేందుకు అవిశ్రాంతంగా కృషి చేస్తున్న రాష్ట్రాలు, అధికారులకు జల్ జీవన్ మిషన్ తరఫున అభినందనలు. మేం బలమైన, ఆరోగ్యకరమైన భారత్‌ను నిర్మిస్తున్నాం' అని ఎక్స్‌లో చేసిన పోస్ట్‌లో కేంద్ర మంత్రి అన్నారు. అధికారిక సమాచారం ప్రకారం 19,27,94,822 గ్రామీణ కుటుంబాలకు గాను 14,46,57,889 కుటుంబాలకు ఇప్పటి వరకు నీటి కనెక్షన్లు అందించారు. పదకొండు రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో 100 శాతం ఇళ్లకు కుళాయిలు బిగించాయి. 15 రాష్ట్రాలు, జిలు 75-100 శాతం మధ్య కుళాయిలను కలిగి ఉన్నాయి. ఆరు రాష్ట్రాలు 50-75 శాతం కవరేజీని కలిగి ఉన్నాయి. రాజస్థాన్, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాలు 50 శాతం కంటే తక్కువ కవరేజీని కలిగి ఉన్నాయి. జల్ జీవన్ మిషన్‌ని కేంద్ర ప్రభుత్వం 2019లో ప్రారంభించింది. 2024 నాటికి గ్రామీణ భారత్‌లోని అన్ని గృహాలకు స్వచ్ఛమైన మంచినీటిని అందించడమే ఈ ప్రాజెక్టు ముఖ్య ఉద్దేశం అని పేర్కొన్నారు.

## ధరణి సమస్యలకు ప్రత్యేక ప్రాధాన్యత

మొదటిపేజీ తరువాయి..

పెండింగ్‌లో ఉండగా.. వాటి పరిష్కారం కోసం ఈ నెల 1 నుంచి తహసీల్దార్ స్థాయిలో స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నామని తెలిపారు. 7వ తేదీ వరకు రాష్ట్రవ్యాప్తంగా కలెక్టర్, ఆర్డీవో, తహసీల్దార్ స్థాయిలో 76,382 దరఖాస్తులు పరిష్కరించినట్లు వెల్లడించారు. ఈ మేరకు మంత్రి ఓ ప్రకటన విడుదల చేశారు. రోజుకు 15 వేలకు పైగా దరఖాస్తులు పరిష్కరిస్తున్నామని తెలిపారు. ప్రధానంగా పెండింగ్ మ్యుటేషన్ సంబంధించి 15,070 దరఖాస్తుల్లో 5,471 వరకు పరిష్కరించామని వివరించారు. కోర్టు కేసులకు సంబంధించి 27,672 దరఖాస్తుల్లో 9,883 వరకు పరిష్కరించామన్నారు. ఇప్పటివరకు జరిగిన స్పెషల్ డ్రైవ్ ప్రక్రియలో రెవెన్యూ యంత్రాంగం క్షేత్రస్థాయిలో చిత్తశుద్ధితో పనిచేసి సమస్యలను పరిష్కరించడం పట్ల మంత్రి అభినందనలు తెలిపారు. రానున్న రోజుల్లోనూ ఇదే స్ఫూర్తి కొనసాగించాలని ఆకాంక్షించారు.

## కేంద్రమంత్రి జోషితో భట్టి భేటీ

మొదటిపేజీ తరువాయి..

ఆర్కే సింగ్‌తోనూ సమావేశమయ్యారు భట్టి విక్రమార్క. గ్రీన్ పవర్ సహా ప్రధానమంత్రి సూర్య ఘర్ ముఫ్ట్ బిజిలీ యోజన పథకంపై చర్చించారు. పేదల ఇళ్లకు సోలార్ కరెంట్ అందించేలా కేంద్రం ఇచ్చే సబ్సిడీ కి అదనంగా మరింత ఖర్చును భరిస్తూ రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన పథకాన్ని కేంద్రమంత్రికి వివరించారు భట్టివిక్రమార్క. అభినందనతో పాటు తప్పక చేయూతనిస్తామని ఆర్కేసింగ్ సానుకూలంగా స్పందించారన్నారు. తెలంగాణకు ఎంతో ప్రయోజనం కల్గించే రెండు ముఖ్య అంశాలపై కేంద్రం సానుకూలంగా స్పందించడంపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క హర్షం వ్యక్తం చేశారు .



## పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష సామాగ్రి అందజేత

### విద్యాభివృద్ధితోనే సమాజాభివృద్ధి సాధ్యం ప్రముఖ న్యాయవాది విశ్వనాథ్ స్వామి

**సిర్గాపూర్ మార్చ్ 07(ప్రజాజ్యోతి):** సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండల పరిధిలోని కడ్పల్ గ్రామ జిల్లా పరిష్యత్ ఉన్నత పాఠశాల పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష సామాగ్రి పరీక్ష ఫ్యాడ్, పెన్నులు, పెన్సిల్లు ప్రముఖ న్యాయవాది విశ్వనాథ్ స్వామి ప్రధానోపాధ్యాయులు యశ్వంత్ సమక్షంలో విద్యార్థులకు అందించారు. ఈ సందర్భంగా ప్రముఖ న్యాయవాది విశ్వనాథ్ స్వామి మాట్లాడుతూ విద్యార్థులు తమ లక్ష్యసాధనలో నిరంతర





ముందుకు సాగాలని తద్వారా ఉన్నత శిఖరాలు అధిరోహించి సమాజాభివృద్ధికి నిరంతర కృషి చేయ్యలని ప్రముఖ న్యాయవాది విశ్వనాథ్ స్వామి అన్నారు. అలాగే తల్లిదండ్రుల ఆశయ సాధనలో, ఉపాధ్యాయుల మార్గదర్శనంలో తమ లక్ష్య సాధన కోసం శ్రద్ధాసక్తులతో చదవాలన్నారు.. తన సంపాదనలో ప్రతి ఏట కొంత భాగాన్ని విద్యాభివృద్ధి కోసం విద్యార్థుల సంక్షేమ కోసం ఉపయోగిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి పరమేశ్వర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు యశ్వంత్, ఉపాధ్యాయ బృందం మేకల శ్రీను, కాశీనాథ్, లక్ష్మణ్, కాశిరాం, తదితరులు పాల్గొన్నారు.

## తల్లిదండ్రుల నుండి మహిళలకు విద్య, నైతిక మార్గదర్శకత్వం అవసరం

– జిల్లాలో మొదటి డాక్టరేట్ పొందిన మునీర్ సుల్తానా

**వికారాబాద్ ప్రతినిధి, మార్చి 07(ప్రజా జ్యోతి):** తల్లిదండ్రుల నుండి విద్య, నైతిక మార్గదర్శకత్వం అందితే మహిళలకు నైతిక సలహాల పట్ల ఉత్తమ రక్షణను అందిస్తాయని వికారాబాద్ జిల్లా నుండి మొదటి డాక్టరేట్ పొందిన ముస్లిం మహిళ డాక్టర్ మునీర్ సుల్తానా చెప్పారు. శుక్రవారం



అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని గురువారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ, తాను వికారాబాద్ జిల్లా అనంతగిరి హిల్స్‌లోని టిబి శానిటోరియంలో రిటైర్డ్ హెల్త్ సబ్ ఇన్‌స్పెక్టర్‌గా పనిచేసిన దివంగత అబ్దుల్ వహీద్ కుమార్తెనని చెప్పారు. బెదిరింపులు, లైంగిక వేధింపులు, భావోద్వేగ దుర్వినియోగం, అత్యాచారం, అపహరణ, కిడ్నాప్, హత్య మొదలైన వాటితో సహా మహిళలపై నేరపూరిత హింస నుండి రక్షణ కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. గ్రామీణ ప్రాంతాలలో మహిళల హక్కులకు సంబంధించిన సమస్యలపై అవగాహన కల్పించాలని, వేధింపులు, ద్వేషపూరిత ప్రసంగాలు ఇతర హానికరమైన విషయాలు, బహిరంగ ప్రదేశాల్లో మహిళలపై హింస, వేధింపులకు దూరంగా ఉండాలన్నారు. మహిళలు బహిరంగ ప్రదేశాల్లో స్వేచ్ఛగా, నిర్భయంగా వెళ్లేందుకు పోలీసులు కృషి చేయాలని కోరారు. విద్యలో లింగ-ప్రతిస్పందనను అవలంభించడం వల్ల మహిళలు, బాలికలు వారి హక్కులపై అవగాహన పెంచాలన్నారు. సత్ప్రవర్తన, మంచి దృక్పథం కలిగిన మహిళలే తన ఇంట్లోనే కాకుండా మొత్తం సమాజానికి నిజమైన వాస్తుశిల్పి అని ఆమె అన్నారు. వినూత్న పరిష్కారాలకు నాయకత్వం వహించడానికి లింగ సమానత్వానికి మద్దతు ఇచ్చే మహిళల అవసరాలను తీర్చే విజయాల సంభావ్యతను పెంచడానికి గ్రామీణ ప్రాంతాల్లో మెరుగైన రక్షణను అందించాలని తెలంగాణ ప్రభుత్వాన్ని ఆమె ఈ సందర్భంగా అభ్యర్థించారు.

## 15నుంచి ఒంటిపూట బడులు

మొదటిపేజీ తరువాయి..

నిర్వహించాలని ఉత్తర్వుల్లో పేర్కొంది. ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 12:30 వరకు బడులు నడపాలని స్పష్టం చేసింది.ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు 12:30 గంటలకు మధ్యాహ్న భోజనం పెట్టి పంపించాలని నిర్వాహకులకు ఆదేశాలు జారీ చేసింది. పదో తరగతి పరీక్షలకు సన్నద్ధమవుతున్న విద్యార్థులకు ప్రత్యేక తరగతులు యథావిధిగా కొనసాగుతాయని ఉత్తర్వుల్లో పేర్కొంది. పది పరీక్షలు నిర్వహిస్తున్న కేంద్రాల్లో పాఠశాలలు మధ్యాహ్నం ఒంటి గంట నుంచి సాయంత్రం 5 వరకు కొనసాగుతాయని వెల్లడించింది. ఏప్రిల్ మూడోవారం వరకు ఒంటిపూట బడులు కొనసాగనున్నట్లు విద్యాశాఖ తెలిపింది. విద్యార్థులకు మధ్యాహ్న భోజనాన్ని మధ్యా హ్నం 12.30 గంటలకు అందజేస్తారు. ఈ స్కూళ్లలో ముందుగా మధ్యాహ్నం భోజనం అందజేసి.. ఆ తర్వాత తరగతులు కొనసాగించనున్నారు. 10వ తరగతి పరీక్షలు ముగిసిన తర్వాత..యథావిధిగా ఉదయంపూట తరగతులు నిర్వహించనున్నారని రాష్ట్ర విద్యాశాఖ పేర్కొంది. విద్యార్థుల పరీక్షల అనంతరం వేసవి సెలవులపై ప్రకటన చేయనున్నట్లు విద్యాశాఖ తెలిపింది. అలాగే.. తెలంగాణలో మార్చి 18 నుంచి ఏప్రిల్ 2 వరకు పదోతరగతి పబ్లిక్ పరీక్షలు నిర్వహించనున్న నేపథ్యంలో.. విద్యార్థులకు పబ్లిక్ పరీక్షలకు సన్నద్ధం చేసేందుకు ప్రత్యేక తరగతులను నిర్వహించనున్నారు. పరీక్షలు ప్రారంభమైన తర్వాత పరీక్ష జరిగే కేంద్రాల్లో మధ్యాహ్నం తరగతులు నిర్వహిస్తారు. మధ్యాహ్నం 1 గంట నుంచి సాయంత్రం 5 గంటల వరకు తరగతులు నిర్వహిస్తారు. తెలంగాణలో పాఠశాల విద్యాశాఖ అధికారులు ప్రకటించిన షెడ్యూలు ప్రకారం మార్చి 18 నుంచి ఏప్రిల్ 2 వరకు పరీక్షలు నిర్వహించనున్నారు. మార్చి 30తో ప్రధాన పరీక్షలు, ఏప్రిల్ 2తో ఒకేషనల్ పరీక్షలు ముగియనున్నాయి. మార్చి 18న ఫస్ట్ లాంగ్వేజ్, మార్చి 19న సెకండ్ లాంగ్వేజ్, మార్చి 21న థర్డ్ లాంగ్వేజ్, మార్చి 23న మ్యాథమెటిక్స్, మార్చి 26న ఫిజికల్ సైన్స్, మార్చి 28న బయలాజికల్ సైన్స్, మార్చి 30న సోషల్ స్టడీస్ పరీక్ష నిర్వహించనున్నారు. ఇక ఏప్రిల్ 1న ఓరియంటల్ పేపర్-1, ఒకేషనల్ కోర్సులకు, ఏప్రిల్ 2న ఓరియంటల్ పేపర్-2 పరీక్ష నిర్వహించనున్నారు.

ఆయాతేదీల్లో ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు పరీక్షలు నిర్వహించ నున్నారు. అయితే సైన్స్ పరీక్షకు మాత్రం ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.50 వరకు, ఒకేషనల్ కోర్సుకు ఉదయం 9.30 నుంచి 11.30 గంటల వరకు పరీక్ష జరుగుతాయి. ఈ ఏడాది పదోతరగతి పరీక్షలకు దాదాపు 5.50 లక్షల మంది విద్యార్థులు హాజరుకానున్నారు.



## పాతబస్తీ మెట్రోకు నేడు శంకుస్థాపన

మొదటిపేజీ తరువాయి..

డా.బాబు జగ్జీవన్‌రాం భవన్ నిర్మాణపనులకు శంకుస్థాపన చేస్తారు. శుక్రవారం సాయంత్రం 4 గంటలకు జూపార్కు సమీపంలోని మీరాలం ఎస్టీపీని, 4.30 గంటలకు ఇబ్రహీం గోల్కొండ మైనార్టీస్ రెసిడెన్షియల్ స్కూల్‌ను ప్రారంభిస్తారు. మార్చి 9వ తేదీన సాయంత్రం 4 గంటలకు ఎల్‌బీనగర్‌లో బైరామల్‌గూడ ఫ్లై ఓవర్‌ను, 4.30కు ఉప్పల్‌లో నల్లచెరువు ఎస్టీపీని, 5 గంటలకు సికింద్రాబాద్ ఎన్‌హెచ్44లో ఎలివేటెడ్ కారిడార్‌ను ప్రారంభిస్తారు. మార్చి 12న సికింద్రాబాద్ పరేడ్‌గ్రౌండ్స్‌లో సెల్ఫ్ హెల్ప్ గ్రూప్ మహిళలతో రాష్ట్రస్థాయి సదస్సులో పాల్గొంటారు. డా.సైరస్ పూనావాలా సెంటర్ ఫర్ ఇన్‌ఫెక్షస డిసీజెస్ ఆఫ్ ఇండియా కేంద్రం పనులకు శంకుస్థాపన చేస్తారు.

## అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

**తొగుట మార్చి 7 (ప్రజా జ్యోతి ):**
పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయునిలు కవిత, శ్రీలత,



మమత ,భాగ్యలక్ష్మి, విద్యార్థులకు భోజనాలు అందించే వంటవారు నరసమ్మ కిష్టమ్మ రమ-ణమ్మ భారతమ్మ లను సత్కరించడం జరిగినది ఇట్టి కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి రాజు, ఉపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి దుర్గా రెడ్డి శ్రీకాంత్ రామచంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బంధాల బరిలో విజేత

నీ మనసే నవనీతం..
నీ చూపే చల్లని వెన్నెల..
నీ నవ్వే పువ్వుల వాన...
నీ మాటే మధురం..
నీ రూపే రమణీయం..
నీ వ్యక్తిత్వం హిమోన్నత శిఖరం..
నువ్వు కోపం లో అపరకాళికవే ఓ మహిళ...
బాలవై, భగిణివై, భార్యవై, తల్లివై, బంధాల బరిలో
విజేతగా నిలిచిన ఓ భామ..
నిన్ను మరచి, నీ వారిని మరచి, త్యాగశీలి వై,
దివి నుండి మెట్టినింటికి దేవతలా దిగివచ్చిన ఓ
వనిత..
మంద హస్మితవై, మందగమనవై, మగని మాటే
మంత్రంగా మసలి, నీ మనుగడనే మరచిన ఓ
మగువ..
ఇందులేదు అందుగలదని అనకుండా, అన్నింటా
తానై ధరిత్రి ఆకాశాల్లో సగమై నిలిచిన ఓ ఇంతి..
నభ నక్షత్రాలను చుంబించి విశ్వాన్ని సైతం
అబ్బురపరచిన ఓ ధీర నారి..
సాహజంలో, సమయపాలనలో, సమర్ధతతో సాటిలేని
సంధించిన బాణంలా ఇంటాబయటా సాగే ఓ సఖీ..
తరగని సహనం చెదరని చిరునవ్వుతో అన్ని
బంధాలలో అనురాగం కురిపిస్తూ ఈ మానవ జాతిని
తరింపజేసే ఓ తరుణీ..
నీకు జోహార్లు..జోహార్లు...జోహార్లు..

రచన: కస్తూరి, సూర్యాపేట.

## మహా శివరాత్రి పర్వదిన శుభాకాంక్షలు మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు

**సిద్దిపేట టౌన్ ప్రజాజ్యోతి :**
సిద్దిపేట నియోజకవర్గ వర్గ ప్రజలకు మాజీ మంత్రి , ఎమ్మెల్యే హరీష్ రావు మహా శివరాత్రి పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ పర్వదినాన్ని ప్రజలంతా భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఆ పరమేశ్వరుని అనుగ్రహముతో రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని. మహా శివరాత్రి రోజున స్వామి వారి ఉపవాస దీక్ష లో ప్రజలందరూ భక్తితో స్వామిని కొలిచి మీ కోర్కెలు నెరవేరాలి అని ప్రజలందరూ సుఖసంతోషాలతో వర్ధిల్లాని కోరుకున్నారు.



## గిరిజన యువకుడిని కొట్టిన కొడంగల్ ఎస్సై పై చర్యలు తీసుకోవాలి

**- ఎస్పీ కోటిరెడ్డిని కలిసిన ప్రజా సంఘాల నాయకులు**

**వికారాబాద్ ప్రతినిధి మార్చి 07(ప్రజా జ్యోతి):** గిరిజన యువకుడిని కొట్టిన కోడంగల్ ఎస్సై భరత్ రెడ్డి పై చర్యలు తీసుకోవాలని ప్రజా సంఘాలు గిరిజన నాయకులు గురువారం జిల్లా ఎస్పీ ఎన్. కోటిరెడ్డిని కలిసి ఫిర్యాదు చేశారు. కొడంగల్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన సంఘటనపైన



జోక్యం చేసుకొని తమకు న్యాయం చేయాలనీ తెలిపినారు. ఇట్టి విషయం పైన ఎస్పీ మాట్లాడుతూ జరిగిన సంఘటన తో పాటు ఎస్సై పైన వచ్చిన పిర్యాదు పైన వెంటనే స్పందించి,పోలీస్ అధికారులతో విచారణ జరిపించి చర్యలు తీసుకోవడం జరుగుతుంది అని తెలిపినారు. ఈ కార్యక్రమంలో లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి గోవింద్ నాయక్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం వెంకటయ్య, గిరిజన విద్యార్థి సంఘం వికారాబాద్ జిల్లా అధ్యక్షులు రాథోడ్ శ్రీనివాస్ నాయక్, ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు చంద్రయ్య, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బుస చంద్రయ్య, లంబాడీ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు రాథోడ్ సూర్య నాయక్, సేవాలాల్ సేన వ్యవస్థాపక అధ్యక్షులు సంజీవ నాయక్, ఉపాధ్యక్షులు అజయ్ నాయక్, అధికార ప్రతినిధి రవి నాయక్, జిల్లా అధ్యక్షులు పరశురాం నాయక్, రతన్ నాయక్ , బాధిత కుటుంబ సభ్యులు దశరత్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా పూల తోట రామప్ప పల్లకి యాత్ర

**బషీరాబాద్ మార్చి07 ప్రజా జ్యోతి**

బషీరాబాద్ మండలం నవల్గా గ్రామం నుంచి పూల తోట రామప్ప గురువుగారి పల్లకి సేవ పాదయాత్ర వైభవంగా జరుగుతుంది. బుధవారం ప్రారంభమైన పాదయాత్ర





గురువారం ఉదయం బషీరాబాద్ మీదుగా జీవన్గి గ్రామానికి చేరుకుంది. జీవన్గి లోని రామప్ప ఆలయంలో ప్రత్యేక పూజలు భజన సంకీర్తన కార్యక్రమాలు నిర్వహించి ఈ కార్యక్రమం ఆలయ కమిటీ వారు పలువురు భజన భక్తులను ఘనంగా శాలువా పూలమాలతో సన్మానించారు మరియు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.గ్రామస్తుల సహకారంతో పల్లకి పాదయాత్ర తాండూరు మండలం కరన్ కోట్ గ్రామానికి చేరుకుంది. కరన్ కోట్ నుండి శుక్రవారం ఉదయం కర్ణాటక రాష్ట్రం మిర్యానం లంలోని పూల తోట రామప్ప ప్రధాన ఆలయం వద్దకు చేరుకుంటుందని శివరాత్రి ఉత్సవాలు జాగరణ కార్యక్రమంలో పాల్గొంటామని భక్తులు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కృష్ణ, రామప్ప భక్తులు విశ్వనాథం గ్రామ పెద్దలు మాణిక్ రెడ్డి మునీందర్ రెడ్డి నర్సిరెడ్డి నారాయణరెడ్డి జగదీశ్వరయ్య వెంకటరెడ్డి భజన భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# బీడీ కమిషన్ దారుల సమస్యలు వెంటనే పరిష్కరించండి

**సిద్దిపేట టౌన్ ప్రజాజ్యోతి :** బీడీ కమిషన్ దారుల, బీడిలు చుట్టే కార్మికుల సమస్యలను పరిష్కరించాలని నిజామాబాద్ పట్టణంలోని ది బీడీ మేనిఫ్యాక్చర్ అండ్ టొబాకో అసోసియేషన్ కార్యాలయంలో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ధర్మేంద్ర గాంధీకు దాదాపు 50 మంది కమిషన్ దారులతో హెచ్ఎంఎస్ తెలంగాణ రాష్ట్ర బీడీ కార్మిక సంఘం ఆధ్వర్యంలో గురువారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా హెచ్ఎంఎస్ తెలంగాణ రాష్ట్ర బీడీ కార్మిక సంఘం గౌరవ అధ్యక్షులు ఇదారి మల్లేశం మాట్లాడుతూ బీడీ కమిషన్ దారుల యొక్క అగ్రిమెంట్ ఈనెల 31 తో ముగుస్తుందన్నారు. నూతన ఒప్పందం ప్రస్తుతం ఉన్నటువంటి కమిషన్ రేటు పై 80% కమిషన్ పెంచి ఇవ్వాలని అదేవిధంగా కమిషన్ దారులందరికీ ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని కోరారు. అదేవిధంగా కమిషన్ దారులపై బీడీ యాజమాన్య ఒత్తిడిలు మానుకోవాలన్నారు. బీడీలు చుట్టే కార్మికుల మూల వేతనం అగ్రిమెంట్ కూడా తేదీ 30 ఏప్రిల్ 2024 తో ముగుస్తుందని కార్మికులకు, బీడీలు చుట్టే కార్మికులకు 1000 బీడీలకు కూలి 800 రూపాయలకు పెంచాలని డిమాండ్ చేశారు. బీడీలు చుట్టే కార్మికుల యొక్క అగ్రిమెంట్ కూడా తొందరగా చేసుకోవాలన్నారు. నెలసరి వేతనాలు పొందే గంప చార్ట్ బట్టి వాలా టేబుల్ వాళ్ళ ప్యాకింగ్ కార్మికుల ఉద్యోగులకు కూడా కనీస వేతనం 26వేల రూపాయలుగా నిర్ణయించాలని తదితర డిమాండ్లతో కూడిన వినతి పత్రాలు ది బీడీ మ్యానుఫ్యాక్చర్ అండ్ టొబాకో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ధర్మేంద్ర గాంధీకి ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎంఎస్ తెలంగాణ రాష్ట్ర బీడీ కార్మిక సంఘం అధ్యక్షులు చెరుకు కాశయ్య,



కార్యదర్శి బొజ్జ సత్యనారాయణ, రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీశైలం, శంకరయ్య, దైవాదినం, భూమేష్, మహేష్, ఏకాంబరం, స్వామి, హెచ్ఎంఎస్ తెలంగాణ రాష్ట్రబీడీ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు జి మధు, కార్యదర్శి ఇదారి లక్ష్మణ్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు జి కౌసల్య, ఎం లలిత, పాలమాకుల వజ్రవ్వ తదితరులు పాల్గొన్నారు.

## తల్లిదండ్రులను విద్యను నేర్పిన గురువులను జీవితంలో ఎప్పుడూ మర్చిపోవద్దు

### చదువుకునే సమయంలో ఎలాంటి చెడు ఆలోచనలకు తావియ్యకూడదు

### ఏకాగ్రతతో విద్యను అభ్యసించాలి: చేర్యాల సీఐ శ్రీను

**చేర్యాల ప్రజాజ్యోతి :** మహిళా దినోత్సవం సందర్భంగా ప్రతిభ డిగ్రీ కాలేజ్ చేర్యాల విద్యార్థిని విద్యార్థులకు మహిళల రక్షణకు ఉన్న చట్టాల గురించి, సైబర్ నేరాల గురించి, గుడ్ టచ్ బాడ్ టచ్, గంజాయి, సీసీ కెమెరాలు, ఈవిటీజింగ్




మరియు తదితర అంశాల గురించి అవగాహన కల్పించారు చేర్యాల సిఐ శ్రీను, ఎస్ఐ దామోదర్, హుస్నాబాద్ షీ టీమ్ బృందం.

సందర్భంగా చేర్యాల సీఐ శ్రీను మాట్లాడుతూ మహిళా దినోత్సవం సందర్భంగా కమ్యూనిటీ పోలీసింగ్ లో భాగంగా ఈ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. షీటీమ్ దాని యొక్క ప్రాముఖ్యత నిర్వహించే విధుల గురించి, సైబర్ నేరాల గురించి, ఫోక్సో చట్టాలు మరియు బాల్య వివాహాలు దాని యొక్క పరిణామాల గురించి, ఇవి టీజింగ్, గుడ్ టచ్, బాడ్ టచ్ తదితర అంశాల గురించి, సోషల్ మీడియా దాని యొక్క పరిణామాల గురించి, సైబర్ సెక్యూరిటీ, మైనర్ డ్రైవింగ్, డయల్ 100 ప్రాముఖ్యత, సమాజంలో జరుగుతున్న నేరాలు వాటి నుండి ఎలా రక్షణ పొందాలి అనే అంశాల గురించి, సెల్ఫ్ కాన్ఫిడెన్స్, సెల్ఫ్ డిఫెన్స్, మహిళల పిల్లల రక్షణకు ఉన్న చట్టాల గురించి, సోషల్ మీడియా వల్ల జరుగు నష్టాలు లాభాల గురించి. గతంలో జరిగిన నేరాల గురించి నేరాల బారిన పడకుండా తీసుకోవలసిన జాగ్రత్తల గురించి. భరోసా సెంటర్లో ఫోక్సో కేసులలో 18 సంవత్సరాలు లోపు ఉన్న బాలికలకు అందిస్తున్న సేవల గురించి. మహిళలు గృహహింసకు వరకట్నం గురించి శారీరకంగా మానసికంగా హింసించే తదితర అంశాల గురించి స్నేహిత మహిళా సెంటర్లో నిర్వహించే కౌన్సిలింగ్ గురించి వివరించారు. విద్యార్థులు యొక్క గోల్ గురించి. అపరిచిత వ్యక్తులతో ఎలా ప్రవర్తించాలని అంశాల గురించి. యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్, మరియు తదితర అంశాల గురించి మరియు చట్టాల గురించి విద్యార్థినిలకు వివరించారు. గంజాయి ఇతర మత్తు పదార్థాలపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. విద్యార్థి దశ చాలా కీలకమని ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా ప్రవర్తించి క్రమశిక్షణతో ముందుకు వెళ్లాలని సూచించారు. కార్యక్రమంలో కాలేజ్ ప్రిన్సిపల్ అమరేందర్ రెడ్డి, అధ్యాపకులు హుస్నాబాద్ షీ టీమ్ బృందం సదయ్య , హెడ్ కానిస్టేబుల్, మహిళా కానిస్టేబుళ్లు స్వప్న, ప్రశాంతి, కానిస్టేబుళ్లు కృష్ణ, శివకుమార్. పాల్గొన్నారు

## ఎన్నికల విధానంపై అవగాహన కల్పించేందుకే నమూనా ఎన్నికలు

### - ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు రమావత్ కిషన్

### - గ్రామపంచాయతీ నమూనా ఎన్నికలు, మాక్ పోలింగ్

**యాచారం, మార్చి 07 (ప్రజాజ్యోతి):**

విద్యార్థులే ఎన్నికల అధికారులుగా, పోటీ చేసే అభ్యర్థులుగా, పోలింగ్ సిబ్బందిగా, పోలీసులుగా, ఓటర్లుగా వివిధ పాత్రలు పోషిస్తూ గ్రామపంచాయతీ నమూనా ఎన్నికల్లో (మాక్ పోలింగ్) పాల్గొన్నారు. మండల పరిధి నందివనపర్తి జడ్పీ హైస్కూల్లో గురువారం ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు రమావత్ కిషన్, సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు పద్మలత, బోజయ్య ఆధ్వర్యంలో విద్యార్థులకు గ్రామపంచాయతీ నమూనా ఎన్నికల మాక్ పోలింగ్ - 2024 ను నిర్వహించారు. ఎన్నికల నిర్వహణ కోసం ముందస్తుగా నమూనా ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేసే ప్రక్రియతో పాటు నామినేషన్లు, ఎన్నికల నిర్వహణ, లెక్కింపు, గెలిచిన అభ్యర్థులకు ధ్రువీకరణ పత్రాలు అందజేయడం వంటి కార్యక్రమాలను నిర్వహించిన తీరు అద్భుతంగా ఆకట్టుకుంది.

ఈనెల 4న ఎన్నికల షెడ్యూల్ విడుదల, 5న సర్పంచ్, వార్డు సభ్యుల అభ్యర్థుల దరఖాస్తుల స్వీకరణ, 6న అభ్యర్థుల ప్రచారం, 7న ఎన్నికలు నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ భావిభారత పౌరులైన నేటి విద్యార్థులకు నమూనా ఎన్నికలు అవగాహన కల్పించేందుకు దోహదపడతాయని అన్నారు. విద్యార్థులలో ఆలోచన విధానం, నాయకత్వ లక్షణాలు పెంపొందుతాయని విద్యార్థులకు ఓటింగ్ విధానంపై అవగాహన కల్పించేందుకే నమూనా ఎన్నికలు నిర్వహించామని ప్రధానోపాధ్యాయులు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పద్మశ్రీ, శ్రీలత, మల్లీశ్వరి, వెంకట్ రెడ్డి, మురళీధర్, పరమేష్, లక్ష్మణ్, విద్యార్థులు పాల్గొన్నారు.



## సామాజిక సేవలతోనే సమాజంలో గుర్తింపు

– రోటరీ క్లబ్ ఆఫ్ గజ్వేల్ సెంట్రల్ అధ్యక్షుడు పండరి

**మర్కూక్, మార్చి 7(ప్రజాజ్యోతి):** సమాజంలో సామాజిక సేవలతోనే గుర్తింపును రాణిస్తారని రోటరీ క్లబ్ ఆఫ్ గజ్వేల్ సెంట్రల్ అధ్యక్షుడు పండరి అన్నారు. గురువారం మర్కూక్ మండలం ఎర్రవల్లి ప్రాథమిక ఉన్నత




పాఠశాలలో, రోటరీ క్లబ్ ఆఫ్ గజ్వేల్ సెంట్రల్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు మరియు సమాజములో తాము రోటరీ క్లబ్ ద్వారా ఎన్నో రకాల సామాజిక సేవలు , కార్యక్రమాలు అందిస్తున్నామని, అందులో భాగంగానే విద్యార్థులకు కూర్చోవడానికి బెంచీలు ఇవ్వడం జరిగిందన్నారు. మర్కూక్, జగదేవ్ పూర్ , గజ్వేల్ మండల పరిధిలో ఇలాంటి సామాజిక కార్యక్రమాలు ఎన్నో చేశామన్నారు. సమాజంలో గుర్తింపు రావాలంటే తమ సేవలను పేదలకు ఎంతో కొంత పంచినప్పుడే గుర్తింపబడతారన్నారు అని రోటరీ క్లబ్ గజ్వేల్ సెంట్రల్ అధ్యక్షుడు పండరీ పేర్కొన్నారు. అలాగే సమాజంలోని పేదలకు మరియు సామాజిక సేవలు చేయడములో ఈ రోటరీ క్లబ్ ఎల్లప్పుడు ముందు ఉంటుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ ఆఫ్ గజ్వేల్ సెంట్రల్ అసిస్టెంట్ గవర్నర్ హరిశంకర్, సెక్రటరీ హరికృష్ణ, సీనియర్ సభ్యుడు వి.వి.రమణ, సభ్యులు మొండి భిక్షపతి, తుమ్మ కృష్ణ, శివ , పాఠశాల ప్రదనోపాధ్యాయురాలు సంధ్యారాణి, ఉపాధ్యాయులు శ్రీశైలం, కుమార్ లు పాల్గొన్నారు.

# వనదుర్గమ్మ దర్శనం కోసం తరలి రానున్న భక్తులు

### మహా శివరాత్రికి దారులన్నీ ఏడుపాయలకే
### ఏర్పాట్లలో నిమఘ్నమైన జిల్లా యాంత్రాంగం
### పట్టు వస్త్రాలు సమర్పించనున్న మంత్రి
### పటిష్ట నిఘా ఏర్పాటు చేసిన ఎస్పీ

**మెదక్ ప్రతినిధి ప్రజాజ్యోతి :** తెలంగాణలోనే అత్యంత ప్రసిద్ధి చెందిన పుణ్యక్షేత్రం ఏడుపాయల జాతర



మహాశివరాత్రి శుక్రవారం ప్రారంభంకానుంది. రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజ నర్సింహా అమ్మ వారికీ పట్టు వస్త్రాలు సమర్పించి జాతరను ప్రారంభించనున్నారు. ఈ జాతర మూడు రోజుల పాటు జరుగనుంది. జాతరకు సుమారు 15 లక్షలపై చిలుకు భక్తులు వస్తారన్న అంచనాతో అధికార యంత్రాంగం ఏర్పాట్లు పూర్తి చేస్తోంది. తెలంగాణ జిల్లాలతో పాటు మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాల నుంచి భక్తులు తరలిరానున్నారు.

**భక్తులకు అసౌకర్యం కలుగ కుండా ఏర్పాట్లు**
**జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**



మహాశివరాత్రి సందర్భంగా భక్తుల సౌక ర్యార్థం జిల్లా యంత్రాంగం యుద్ధ ప్రాతిపది కన తగు ఏర్పాట్లలో నిమ్నం అయ్యిందని, లక్షల్లో సంఖ్యల్లో భక్తులు రానున్నందున తగిన ఏర్పాట్లు తాగునీరు, మెడికల్ క్యాంప్ల సౌకర్యం కల్పించాం

నదిలో స్థానాలు చేసేటప్పుడు ఆపరిచిత వ్యక్తులను నమ్మి వారికి వస్తువులు అప్పగించరాదు. స్థానానికి వెళ్ళేటప్పుడు తమకు సంబందించిన వారికే వస్తువులను అప్పగించి నదిలోకి దిగాలి. జాతరకు వచ్చేటప్పుడు విలువైన నగలు వస్తువులు వెంట తెచ్చుకోకుండా ఉంటే బాగుంటుంది.

తెలంగాణలో ప్రసిద్ధి గాంచిన వనదుర్గ మాత మహా శివరాత్రి వేడుకలకు ముస్తాబైంది. మెదక్ జిల్లాలో ప్రసిద్ధ పుణ్య క్షేత్ర మైన ఏడుపాయాలలో జరిగే మహాశివరాత్రి వేడుకల కు ఆలయాన్ని ముస్తాబు చేశారు. మూడు రోజుల పాటు జరిగే ఉత్సవాలకు తెలంగాణతో పాటు కర్ణాటక, మహా రాష్ట్ర, ఆంధ్రప్రదేశ్ తో పాటు వివిధ రాష్ట్రాల నుండి సుమారు 15 లక్షల మంది భక్తులు తరలి రానున్నారు. భక్తుల సౌకర్యర్థం ఆలయ కమిటీ ప్రత్యేక ఏర్పాట్లు చే శారు. భక్తులకు ఏలాంటి ఇబ్బందులు కలగ కుండా ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు ఈవొ మోహన్ రెడ్డి తెలిపారు. అలాగే జాతర లో ఏలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా జిల్లా ఎస్పీ ఆదే శాల మేరకు డిఎస్పీ రాజేష్ ఆద్వర్యంలో సిఐ, ఎస్సై లతో పాటు సుమారు 6 వందల మంది సిబ్బంది తో 70 సీసీ కెమెరాలతో గట్టి నిఘాఏర్పాటు చేశారు. అలాగే భక్తుల సౌకర్యర్థం ఆర్టీసీ యాజమాన్యం ప్రత్యే కంగా 150 బస్సులను



నడిపిస్తుంది. ఆరొగ్యశాఖ ఆధ్వర్యంలో ఏడుపాయలలో 32 మంది డాక్టర్లు, 1వంద మంది సిబ్బంది అందుబాటులోఉన్నారు. పుణ్యస్నానాలు ఆచరించేందుకు పంపు ద్వారా స్నానాఘట్టాలను ఏర్పాటు చేశారు. అలాగే పార్కింగ్ కొసం మెదక్, నారయణఖేడ్, జహిరాబాద్, తది తరల ప్రాంతాల నుండి వచ్చే భక్తుల కోసం చేలిమకుంట వద్ద పార్కింగ్ ఏర్పాటు చేశారు. నర్సాపూర్, హైదరబాద్ నుండి వచ్చే వాహనాల కోసం టేకుల గడ్డవద్ద పార్కింగ్ ఏర్పాటు చేశారు.



అమ్మవారి దర్శనం కోసం వచ్చే భక్తులు ఏలాంటి ఇబ్బందులు ఎదురైనా సంబందిత శాఖ క్యాంపులో పిర్యాదు చేయాలన్నారు. ఏడుపాయల మహాశివరాత్రి మహా జా తరను వైభవంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేశామని చైర్మన్ బాలా గౌడ్, ఈవో మోహన్ రెడ్డి అన్నారు. భక్తులకు రద్దీ కనుగుణంగా ఏవైనా అత్యవసర ఏర్పాట్లు చేయవలసి వస్తే వెంటనే అందించడానికి అన్ని చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తిన చైర్మన్ బాలాగౌడ్ ను సంప్రదించాలన్నారు.

# సీసీ నిఘాలో ఏడుపాయల జాతర బందోబస్త్

### భక్తులు జాగ్రత్తలు పాటించాలి: జిల్లా ఎస్.పి డా.బి.బాలస్వామి

**మెదక్ ప్రతినిధి ప్రజాజ్యోతి :** ఏడుపాయల జాతర లో పోలీసు బందోబస్తూ సెక్యూరిటీ ఏర్పాటును జిల్లా ఎస్.పి డా. బి.బాలస్వామి గురువారం సాయంత్రం



పరిశీలించారు. జాతరలో సీసీ టీవీ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ ను ఏర్పాటు చేయటం జరిగిందని అన్నారు. ఈ సందర్బంగా జిల్లా ఎస్.పి డా. .బి.బాలస్వామి మాట్లాడుతూ%ొా%. జాతర దృష్ట్యా భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా పటిష్టమైన పోలీసు రక్షణ బందోబస్తును ఏర్పాటు చేసినామని అన్నారు. జాతర ప్రాంగణంలో మొత్తం 65 సీసీ కెమెరాలు, డ్రోన్ కెమెరా ఏర్పాటు చేసినామని, జాతర మొత్తాన్ని సీసీటీవీ కెమెరాల పర్యవేక్షయణలో ఉంచాం అన్నారు. భక్తులు జాగ్రత్తలు పాటించాలి.జాతరకు వచ్చే భక్తులు సంతోషంగా గడపాలని అన్నారు. పరిసరాలను శుభ్రంగా ఉంచాలి అని కోరినారు. అనుమానిత వస్తువులను తాకవద్దు అన్నారు, పోలీసు వారు చూపిన ప్రాంతాల్లో వాహనాలు పార్కింగ్ చేసుకోవాలి, చిన్న పిల్లలు, వృద్ధులు జాగ్రత్తగా ఉండాలి అన్నారు, అత్యవసర సమయాల్లో పోలీసు కంట్రోల్ రూమ్ ద్వారా పోలీసు సేవలను సద్వినియోగం చేసుకోవాలి అని తెలిపినారు. క్యూ లైన్స్ పాటించాలి, బారికేడ్స్ దాటుకి రావద్దు అన్నారు. విలువైన వస్తువులను జాగ్రత్తగా ఉంచుకోవాలిని, ఇతరులకు ఇబ్బంది కలిగే విధంగా ప్రవర్తుంచవద్దు, గొడవలు, తగాదాలు పెట్టుకోవద్దు అని అన్నారు. మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని, జిల్లా షీ టీం తో ప్రత్యేక నిఘా ఉంటుందని అన్నారు.

సౌకర్యాలను సద్వినియోగం చేసుకుని ఉత్సవాన్ని ఆనందించాలి అన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్.పి డా. .బి.బాలస్వామి మాట్లాడుతూ.... మహాశివరాత్రి సందర్భంగా ఎడుపాయల జాతరలో పటిష్టమైన బందోబస్తు వివరాలను తెలియజేస్తూ జిల్లా ఎస్.పి స్వీయ పర్యవేక్షణలో ఒక అదనపు యెస్.పి , డి.యెస్.పి లు /04, సిఐలు/18, ఎస్ఐలు/50, ఏఎస్ఐలు/140, కానిస్టేబుళు ,,/208, మహిళా హెడ్ కానిస్టేబుళ్లు-మహిళా కానిస్టేబుళు ,,/,80 హొంగార్డు/130 మరియు బీడీ టీమ్స్, మొత్తం 630 మంది అధికారులు సిబ్బందితో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపినారు. మహిళ భద్రత కోసం మహిళ పోలీసు సిబ్బందిని, షీ టీమ్స్ ను, మఫ్టీ టీమ్స్ ను ఏర్పాటు చేసినట్లు తెలిపినారు. పార్కింగ్ స్థలాలు విధులు నిర్వహిస్తున్న అధికారులు సిబ్బంది వాహనాలను ఒక క్రమపద్ధతిలో పార్కింగ్ చేయించాలని, ఎక్కడ ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని, కంట్రోల్ రూమ్ లో ఉండు సిబ్బంది అప్రమత్తంగా ఉండి విధులు నిర్వహించాలని, అధికారులకు సూచించారు. మరియు బందోబస్తు సీసీ కెమెరాల నిఘా లో నిర్వహించడం జరుగుతుందని, మహాశివరాత్రి సందర్భంగా ఏడుపాయాలకు వచ్చే భక్తులు పోలీసు వారి సూచనలు సలహాలు పాటించి ప్రశాంతమైన వాతావరణంలో వనధుర్గా అమ్మవారి దర్శనం తదితర కార్యక్రమాలు ముగించుకుని వెళ్లాలని సూచించారు. భక్తులు పోలీసు వారు సూచనలు సలహాలు పాటించి పార్కింగ్ స్థలాల్లో మాత్రమే వాహనాలు పార్కు చేయాలని సూచించారు.అలాగే జాతర లో ఏదైనా ఇబ్బంది కలిగితే డయల్ 100 కి కానీ దగ్గరలో ఉన్న పోలీసు సిబ్బందికి తెలియజేయాలన్నారు. బందోబస్తును 04 సెక్టార్లుగా విభజించడం జరిగింది వేలాదిగా తరలి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా అన్ని సౌకర్యాలు ఏర్పాటుచేయడం జరిగింది కంట్రోల్ రూంను ఏర్పాటు చేశామని ప్రతి డిపార్ట్మెంట్ కి సంబంధించిన వారు



కంట్రోల్ రూంలో అందుబాటులో వుంటారని, ప్రజలకు ఎక్కడ ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూస్తాము అని తెలిపారు, అలాగే జాతరకు వచ్చే భక్తుల వాహనాలు నిలపటానికి ప్రత్యేక పార్కింగ్ లను ఏర్పాటు చేశామని వాహానాలను పార్కింగ్ కోసం ఎంపిక చేసిన స్థలాలలోనే తమ వాహానాలను నిలుపుకొని పోలీసు సిబ్బందికి సహకరించాలని జిల్లా యెస్.పి కోరారు.

## మహిళలకు సముచిత స్థానం ఇచ్చే ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ

**నియోజకవర్గ ఇన్చార్జ్ బండి రమేష్**

**పార్లమెంటు ఎన్నికల్లో అభ్యర్థి విజయానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలి**

**కూకట్ పల్లి, మార్చి 07 (ప్రజా జ్యోతి) :**
మహిళలకు సముచిత స్థానం కల్పించే ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ అని కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ అన్నారు.
కూకట్ పల్లి సర్కిల్ బాలనగర్ పార్టీ కార్యాలయంలో మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గ వైఎస్ఆర్సీపి ఇన్చార్జి వనజ కాంగ్రెస్ పార్టీ నాయకులు కొప్పిశెట్టి దినేష్ కుమార్ ఆధ్వర్యంలో గురువారం సుమారు వందమందితో నియోజకవర్గ ఇన్చార్జ్ బండి రమేష్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో పార్టీ మరింత బలోపేతానికి కృషి చేయడానికి, ప్రభుత్వ పథకాలకు ఆకర్షితులై ముందుకు వస్తున్న నేతలకు నాయకులకు కార్యకర్తలకు స్వాగతం పలుకుతున్నాం అని



తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీలు తోపాటు ఇతర అభివృద్ధి కార్యక్రమాలకు విశేష స్పందన రావడం హర్షణీయమని తెలిపారు. రాబోయే పార్లమెంటు ఎలక్షన్లో ప్రతి ఒక్కరూ కష్టపడి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి విజయానికి తోడ్పాటు అందించాలని కోరారు ప్రవేశపెట్టిన పథకాలను, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి ప్రజలకు వివరించాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం పట్ల ప్రజలకు ఎంతో విశ్వాసం ఉందని ప్రతి పేదవాడికి కాంగ్రెస్ పథకాలు అందే విధంగా కృషి చేస్తున్నామని తెలిపారు. కొంతమంది అధికార దాహంతో దోచుకు తిన్నది కాకుండా కేవలం మూడు నెలలు కూడా గడవకముందే కాంగ్రెస్ పార్టీ నీ అప్రతిష్టపాలు చేసే విధంగా వ్యవహరిస్తున్నారని దుయ్యబట్టారు. ఎన్ని అబద్ధాలు చెప్పినా ప్రజలు బిఆర్ఎస్ పార్టీని వారు చెప్పే మాటలకు ప్రజలు వినే స్థితిలో లేరన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీలో చేరిన మహిళా నాయకురాలకు పార్టీ కండువా కప్పి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి, రాష్ట్ర మహిళా నాయకురాలు రాష్ట్ర ఉపాధ్యక్షురాలు పుష్ప రెడ్డి, కూకట్పల్లి నియోజకవర్గ బీ బ్లాక్ అధ్యక్షురాలు రేష్మ, సాధు ప్రతాప్ రెడ్డి కెపిహెచ్బి డివిజన్ అధ్యక్షులు ప్రవీణ్ కుమార్, స్వరూప, మేకల, మైఖేల్, దేవ సహాయం, సంజీవరావు, ఫణింద్ర, సుజాత, వాణి తదితరులు పాల్గొన్నారు .

## పాఠశాలలో నీటి సమస్య పరిష్కారానికి కృషి

కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్

**కూకట్ పల్లి, మార్చి 07 (ప్రజా జ్యోతి) :**
ప్రగతి నగర్ ఆక్స్ఫర్డ్ గ్రామర్ స్కూల్ దగ్గరలో బోర్ వెల్ గత ఐదు సంవత్సరాల నుంచి మరమ్మతులకు నోచుకోలేదని



గురువారం శేర్లింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్ సమస్యను దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. అందుకు ఆయన స్పందించి ఎండకాలం వాటర్ సమస్య ఉంటుంది కాబట్టి మరమ్మతులు చేయాలని హెచ్ఎండబ్ల్యూ అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ ముదిరాజ్, శ్రీరాముల వెంకటేష్, రఘు గౌడ్, నాగేందర్, లింగారెడ్డి, శంకర్రావు, వాణి, మాచర్ల విష్ణు తదితరులు పాల్గొన్నారు

# ఎస్.. నేనంటే నేనే...!

- బీఆర్ఎస్ వెంట.. నాగర్ కుంట..
- పార్టీ తరపున ఎమ్మెల్సీ టికెట్ సాధించిన నవీన్ రెడ్డి..
- దుమ్ము లేపి దమ్ము చూపిన యువనేత..
- సేవకుడిగా.. సైనికుడిగా చురుకైన ప్రస్థానం
- అభిమానుల్లో ఆనందోత్సాహాలు

**కొత్తూరు మార్చి 07 (ప్రజా జ్యోతి)**
చిన్న వయసులోనే రాజకీయాల్లో అడుగుపెట్టాడు.. ప్రజా పాలనే లక్ష్యంగా పదవులపై గురి పెట్టాడు.. అనుకున్నవన్నీ ఒక్కొక్కటిగా సాధిస్తూ వచ్చాడు.. తాజాగా మరో జరగబోయే ఎమ్మెల్సీ యుద్ధానికి అధిష్ఠానం వద్ద తన పేరు ప్రస్తావన వచ్చేట్టు విజయం సాధించాడు.. అతడే వరో కాదు మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ నాగర్ కుంట నవీన్ రెడ్డి. ఓవైపు అధికార పార్టీ నుంచి చిక్కులను ఎదుర్కొంటూనే మరో వైపు ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ నుంచి ఎమ్మెల్సీగా టికెట్ సాధించి అందర్నీ ఆశ్చర్యంలో ముంచాడు. అభిమానులకు ఆనందోత్సాహాలు పంచాడు. నియోజకవర్గంలో చేతికి ఎముకలేని దాతగా పేరు సంపాదించాడు. గుళ్ళు, గోపురాలు, యువత క్రీడల కోసం లక్షలాది రూపాయలు ఖర్చు పెట్టారు. అయోధ్య మందిరం మొదలు నియోజకవర్గంలో అనేక మానుముల ప్రాంతాల్లో ఉన్న దేవాలయాలకు సైతం ఆయన ఆర్థిక సహకారం అందించారు. తన అభిమానుల కార్యకర్తల ఇళ్లలో జరిగే పెళ్లిళ్లు పేరంటాలకు సైతం కుటుంబ సభ్యుడిగా ఆదుకుంటారన్న పేరు కూడా ఉంది. రియల్ ఎస్టేట్ ఆనందంలో అగ్రగా మీద పేరు సంపాదించినప్పటికీ దాంతోపాటు కొన్ని విమర్శలు కూడా ఆయనపై వెల్లువెత్తాయి. ప్రస్తుతం రాజకీయంగా వ్యూహం రచిస్తూ ఇలా అభివృద్ధి చెందాలో తెలుసుకుని ముందుకు సాగుతున్నాడు.

**ఒక్కసారి ఈ నవీన్ రెడ్డి రాజకీయ ప్రస్థానాన్ని పరిశీలిస్తే.. ఇది నేపథ్యం..**
నందిగామ మండలం మొదళ్ల గుడా గ్రామానికి చెందిన నాగర్ కుంట నవీన్ రెడ్డి.. వెంకట్రామిరెడ్డి, శోభా రెడ్డి దంపతులకు 1981 ఏప్రిల్ 6వ తేదీన జన్మించాడు. భార్య లక్ష్మి, పిల్లలు శ్రీజయ్, వైష్ణవి వీరి సంతానం. విద్యార్థి దశ నుంచి రాజకీయాలపై ఆసక్తి పెంచుకున్న నవీన్ రెడ్డి 2006లో రాజకీయంలోకి అడుగుపెట్టాడు. తొలి అడుగులోనే మామిడిపల్లి గ్రామ ఉపసర్పంచ్ గా ఎన్నికయ్యారు. ఆ తర్వాత కొత్తూరు మండల జడ్పీటిసిగా కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేసి 6,600 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. అప్పుడే ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ గా బాధ్యతలు నిర్వహించారు. 2023 డిసెంబర్ దాకా కాంగ్రెస్ పార్టీలోనే కొనసాగిన ఆయన అసెంబ్లీ ఎన్నికల సమయంలో బీఆర్ఎస్ లో అడుగుపెట్టి పార్టీ అభ్యర్థి వై. అంజయ్య యాదవ్ కు మద్దతుగా నిలిచారు. అతని మద్దతు వల్లనే ఆయా గ్రామాలలో ఆయనకు మంచి మెజారిటీ



వచ్చింది. మొదటినుంచి నాయకత్వ లక్షణాలతో తనకంటూ సైనికులను తయారు చేసుకున్న నవీన్ రెడ్డి దూకుడుగా ముందుకు వెళుతూ అనుకున్న లక్ష్యాలను సాధించి చూపిస్తాడు. అందులో భాగంగానే ఎమ్మెల్సీ అభ్యర్థిగా మహబూబ్ నగర్ జిల్లా స్థానిక సంస్థల ఎన్నికలకు ఎంపిక కావడం గమనార్హం.

**దమ్ము చూపిన నాయకుడు..**
కాంగ్రెస్ పార్టీలో సీనియర్ నేతగా ఉన్న నవీన్ రెడ్డి గత ఎన్నికల్లో అసెంబ్లీ టికెట్ ఆశించి భంగపడ్డాడు. ప్రస్తుత ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తో మొదటి నుంచి ఆయనకు రాజకీయ వివాదాలు ఉన్నాయి. ఆయనకు టికెట్ ఇచ్చిన నేపథ్యంలో ఈయన బీఆర్ఎస్ వైపు వెళ్లిపోవడం కాంగ్రెస్ కు మింగుడు పడలేదు. దీనికి తోడు మీడియా సమావేశంలో వీర్లపల్లి శంకరును ఎన్నికల సందర్భంగా ఆయన తీవ్రంగా విమర్శించారు. ఇక కాంగ్రెస్ గెలవడం, వీర్లపల్లి గెలుపు తర్వాత గతంలో రియల్ ఎస్టేట్ వ్యాపారిగా ఆయన మీద ఉన్న కేసులన్నీ ముందుకు వచ్చాయి. ఇది కాంగ్రెస్ నాయకుల వ్యూహమేనని ఆయన విమర్శలు కూడా చేశారు. కట్ చేస్తే అనతి కాలంలోనే టీఆర్ఎస్ తరపున ఎమ్మెల్సీ టికెట్ సాధించి చూపించడం విశేషం. ప్రస్తుతం గెలుపును కూడా ఆయన ఒక సవాలుగా తీసుకుంటున్నారు. మరోవైపు ఆయన ఎట్టి పరిస్థితుల్లో గెలవకుండా చేసేందుకు కాంగ్రెస్ పార్టీ ప్రయత్నిస్తుంది. ఈ పోరాటంలో విజయం ఎవరిదో.. వేచి చూడాలి..

# ఉచిత ఎల్ఆర్ఎస్ హామీని కాంగ్రెస్ ప్రభుత్వం విస్మరించింది

- జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు వెంకటరమణారెడ్డి
- ఆర్డీఓ కార్యాలయం వద్ద బిఆర్ఎస్ నాయకుల ధర్నా, వినతి అందజేత
- ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కింది
- ఉచితంగా ఎల్ఆర్ఎస్ పథకాన్ని అమలు చేయాలి

**ఇబ్రహీంపట్నం, మార్చి 07 (ప్రజాజ్యోతి):**
గత శాసనసభ ఎన్నికలకు ముందు బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు లేఔట్ల క్రమబద్ధీకరణ పథకం ప్రవేశపెట్టగా నాటి కాంగ్రెస్ నేతలు ప్రజలపై భారం పడుతున్నదని వ్యతిరేకిస్తున్నారని జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు వెంకటరమణారెడ్డి అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నేతలు నేడు అధికారంలోకిరాగానే తమ మేక వన్నె పులుల స్వభావాన్ని భయటపెట్టుకున్నారని విమర్శించారు. ఎల్ఆర్ఎస్ పథకంలో దరఖాస్తు చేసుకున్న పేద, మధ్యతరగతి వర్గాల ప్రజలు ఈ నెల 31 లోగా గతంలో నిర్దేశించిన ఫీజులు చెల్లించాలని హుకుం జారీచేసినారని ఏరు దాటగానే ఓడ మల్లయ్య.. ఏరు దాటాక బోడ మల్లయ్య అన్నట్లుగా కాంగ్రెస్ నాయకుల వ్యవహార శైలి




విస్మరించి ఎల్ఆర్ఎస్ పథకం పేరిట తెలంగాణ ప్రజానీకంపై 20వేల కోట్ల భారం వేయడానికి నిరసనగా రాష్ట్ర బిఆర్ఎస్ పార్టీ పిలుపుమేరకు జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షులు మంచిరెడ్డి కిషన్ రెడ్డి ఆదేశాల మేరకు గురువారం ఆర్డీఓ కార్యాలయం ముందు నియోజకవర్గ బిఆర్ఎస్ నాయకులు ధర్నా నిర్వహించి అధికారులకు వినతి అందజేశారు. సత్తు వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వంలో మంత్రులుగా ఉన్న ఉత్తమ్ కుమార్ రెడ్డి, సీతక్క, ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్కలు ఎల్ఆర్ఎస్ పథకంతో క్రమబద్ధీకరణ చేసుకోవద్దని ప్రజలను రెచ్చగొట్టిందని ప్రస్తుత మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి భువనగిరి పార్లమెంటు సభ్యులుగా ఉండి ఎల్ఆర్ఎస్ పథకం రద్దుచేయమని హైకోర్టులో ప్రజా ప్రయోజన వ్యాజ్యం దాఖలు చేశారని ప్రజలపై అతిప్రేమ ఒలకబోసిన కాంగ్రెస్ కనిపిస్తుందని అన్నారు. తెలంగాణ ప్రజలను మోసం చేసేందుకు గత ఎన్నికల ముందు ఇచ్చిన అనేక హామీలను తుంగలో తొక్కినట్టుగానే ఉచిత ఎల్ఆర్ఎస్ హామీని కాంగ్రెస్ ప్రభుత్వం విస్మరించడాన్ని తెలంగాణ ప్రజల పక్షాన బిఆర్ఎస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తుందని అన్నారు. ఎల్లారీస్ పథకాన్ని ఉచితంగా అమలు చేయకుంటే ప్రజా పోరాటాన్ని ఉధృతం చేసి కాంగ్రెస్ ప్రభుత్వం మెడలు వంచుతామని హెచ్చరిస్తున్నామన్నారు. వెంటనే ఉచితంగా ఎల్ఆర్ఎస్ అమలుకు కాంగ్రెస్ పార్టీ చెప్పిన మేరకు చర్యలు చేపట్టాలని సీఎం రేవంత్ రెడ్డిని డిమాండ్ చేశారు. ఎంపీపీ కృపేష్, మహేష్ గౌడ్, వైస్ చైర్మన్ ఆకుల యాదగిరి, మండల పార్టీ అధ్యక్షులు రమేష్ గౌడ్, బుగ్గ రాములు, కిషన్ గౌడ్, పలువురు నాయకులు, కార్యకర్తలు నిరసన, ధర్నాలో పాల్గొన్నారు.

## మౌలిక వసతులకు నిధులు మంజూరు చేయాలని కార్పొరేటర్ వినతి



**మల్కాజిగిరి, మార్చి 7, (ప్రజాజ్యోతి):** గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని అన్ని కాలనీలలో మౌలిక వసతుల కల్పనకు నిధు లు మంజూరు చేయాలని కార్పొరేటర్ మేకల సునీ త రాము యాదవ్ కోరా రు. గురువారం మల్కాజి గిరి శాసన సభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి ఆదేశాల మేరకు కార్పొరేటర్, జోన ల్ కమిషనర్ రవి కిరణ్ ను కలిసి వినతి పత్రం అందజేశారు. దీనికి సాను కూలంగా స్పందించిన జోనల్ కమిషనర్ నిధుల మంజూరుకు చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చినట్లు కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు బైరు అనిల్, సిద్ధిరాములు, నర్సింగ్, భిక్షపతి, నరహరిరావు, మల్లేష్ యాదవ్, పంగ కిషన్,బి.గణేష్ నాయక్, సుధాకర్, రాజా తదిత రులు పాల్గొన్నారు

## హెలెన్ కెల్లర్స్ కళాశాలలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుక



**మల్కాజిగిరి, మార్చి 7, (ప్రజాజ్యోతి) :** ప్రపంచ మహిళా దినోత్సవ సందర్భంగా హెలెన్ కెల్లర్స్ కళాశాల, లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ హైటెక్ సిటీ ఆధ్వర్యంలో గురువారం నేరేడ్ మెట్ లోని హెలెన్ కెల్లర్స్ కళాశాల ఆవరణ లో పాఠశాల వ్యవస్థాపకుడు లైన్ ఉమర్ ఖాన్,తన సతీమణితో కలిసి 62 మంది మహిళలను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారికి బహుమతులను అంద జేసి మహిళా దినోత్సవం శుభాకాంక్షలు తెలిపారు. డాక్టర్ ఆర్ముగం అధ్యక్ష తన ఈ కార్యక్రమం జరిగిన సమావేశంలో ఉమర్ ఖాన్ మాట్లాడు తూ..పాఠశాల కు చెందిన 62 మంది మహిళలను నేడు సన్మానించుకునే అదృష్టం తనకు లభించిం దన్నారు. మహిళ సిబ్బం ది సహాయ సహకారాల తో హెలెన్ కెల్లర్స్ సంస్థ దాదాపు 40 సంవత్స రాలుగా నడుపుతూ, ఎంతో మంది వికలాంగ విద్యార్థులకు రాష్ట్రంలోనే కాక, ఇతర రాష్ట్రాలకు చెందిన వారికి విద్యా సహాయాన్ని అంద జేయ డం జరిగిందన్నారు. ఈ విజయానికి కారకురాలైన తన తల్లి రామేజాభి ఒక ఎలిమెంటరీ స్కూల్ టీచర్ గా పని చేస్తూ తన కుటుంబ సభ్యులకు ఒక మార్గదర్శకురాలుగా నిలి చిందన్నారు. ఈ హెలెన్ కెల్లర్ పాఠశాల పుట్టుకకు కారకురాలై, ఉద్యోగ విర మణ తరువాత నిర్వా హకురాలుగా వ్యవహ రించి తాను రిటైర్ అయిన తరువాత కూడా తన జీతాన్ని, తన పెన్షన్ ను ఈ పాఠశాల అభివృ ద్ధికే ఇస్తుందని, ఆమె తనకు స్ఫూర్తిదాయకమ న్నారు. ఇదే విధంగా ప్రస్తుతమున్న 62 మంది మహిళ సిబ్బంది తక్కువ జీతంతో ఎక్కువ శ్రమిస్తూ తమకున్న ఫ్యాషన్ తో ఈ వికలాంగుల జీవితాలను మార్చే ఉద్దేశంతో లైన్ ఉమర్ తో కలిసి పని చేస్తున్నారని చెప్పారు. ఇందుకు తాను ఉపాధ్యా యులకు, సిబ్బందికి ఎల్ల ప్పుడూ రుణ పడి ఉంటా నన్నారు. ఈ సంద ర్భంగా ఇంగ్లీష్ టీచర్ ప్రముద మాట్లాడుతూ... ఈ కళాశాల ద్వారా బది రులకు సహాయం చేసే అవకాశాన్ని తమకు కల్గ జేసిన ఉమర్ ఖాన్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు మధు కుమార్, మర్రి అంజయ్య, లయన్ బిక్ష పతి,లయన్ రాజేంద్ర ప్రసాద్, లయన్ శశిధర్ రెడ్డి, సిబ్బంది పాల్గొన్నా రు.

## మనంగా బిజేపి సీనియర్ నేత 'రాంబాబు' జన్మదిన వేడుక



**మల్కాజిగిరి,మార్చి 7, (ప్రజాజ్యోతి) :** బిజేపి సీనియర్ నేత, మల్కాజి గిరి డివిజన్ కార్పొరేటర్ శ్రవణ్ కుమార్ నాన్న వి. రాంబాబు జన్మదిన వేడుకను గురువారం కార్పొరేటర్ కార్యాలయం లో ఘనంగా నిర్వహిం చారు. తన బంధు మిత్రు లు, శ్రేయోభిలాషులు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు ఆనందోత్సా హల నడుమ పుట్టినరోజు వేడుకల్ని ఆయన ఘనం గా జరుపుకున్నారు. బిజేపి నాయకులు, కార్య కర్తలు, వివిధ కాలనీ వాసులు రాంబాబుని కలుసుకొని పూలబొకే, శాలువతో ఘనంగా సన్మానించి, జన్మదిన శుభాకాంక్షలు తెలియ జేశారు. ఈ సందర్భంగా వారి ఆనందోత్సాహల నడుమ ఆయన కేక్ కట్ చేశారు. ఆయనకు కేక్ తినిపించి, జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రాంబాబు మాట్లాడుతూ..ప్రజా సేవలోనే తనకు నిజమైన సంతృప్తి ఉందన్నారు. ప్రతి ఒక్కరూ సేవా భావా న్ని పెంపొందించుకొని, ప్రజలకు అందుబాటులో ఉంటూ, సేవా కార్యక్రమా లను కొనసాగించాలన్నా రు. రాంబాబుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన వారిలో కార్పొరేటర్ వి. శ్రవణకుమార్, బిజెపి ఓబీసీ రాష్ట్ర కార్య వర్గ సభ్యులు దొమ్మాటి. సంతోష్ కుమార్,మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కోశాధికారి ప్రభుగుప్తా, గడప నవీన్, సునిల్ యాదవ్ తదితరులు ఉన్నారు.

## ఊట్కూర్ నూతన ఎస్ హెచ్ఓగా ఎస్సై బి శ్రీనివాసులు బాధ్యతలు

**మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి, మార్చి 07 (ప్రజా జ్యోతి):** నారాయణపేట జిల్లా ఊట్కూర్ పోలీస్ స్టేషన్ లో నూతన ఎస్హెచ్ఓగా ఎస్ఐ బి.శ్రీనివాసులు ఈరోజు పదవి బాధ్యతలు తీసుకోవడం జరిగింది. ఇంతకుముందు ఊట్కూర్ ఎస్సైగా ఉన్న గోకరి మహబూబ్ నగర్ జిల్లా రూరల్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ2 గా బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా నూతన ఎస్సై బి.శ్రీనివాసులు మాట్లాడుతూ మండల పరిధిలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా శాంతి భద్రతల పరిరక్షించడానికి కృషి చేస్తానని మండల ప్రజల సహకారం అవసరమని ఎస్ఐ తెలిపారు.




## అభివృద్ధి పనుల శంకుస్థాపన కార్యక్రమానికి తరలిన మల్కాజిగిరి నాయకులు





**మల్కాజిగిరి, మార్చి 7,(ప్రజాజ్యోతి):** రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతులు మీదుగా గురువా రం మల్కాజిగిరి నియోజ కవర్గంలోని అల్వాల్ సమీపంలో ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణ పనుల శంకు స్థాపన కార్యక్రమా నికి మల్కాజిగిరి నుంచి మాజీ ఎమ్మెల్యే మైనంప ల్లి హన్మంతరావు ఆదేశా ల మేరకు అధిక సంఖ్య లో కాంగ్రెస్ నాయకులు తరలి వెళ్ళారు. మల్కాజి గిరి, గౌతంనగర్, మౌలాలి, ఆనంద్ బాగ్, వినాయక్ నగర్, నేరేడ్ మెట్ డివి జన్ లకు చెందిన కాంగ్రెస్ నాయకులు ,డివిజన్ అధ్యక్షులు, కంటెస్టెడ్ కార్పొరేటర్లు తమ అను చరులతో కలిసి అభివృద్ధి పనుల కార్యక్రమంలో పాలుపంచుకున్నారు. అక్కడ మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు సహాకారంతో పలువురు నాయకులు, సీఎం రేవం త్ రెడ్డిని మర్యాద పూర్వ కంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నేతలు మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి న తర్వాత సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఆరు గ్యారెంటీ పథకాలలో భాగంగా సంక్షేమ పథకా లు, అభివృద్ధి పనులు వేగవంతంగా కొనసాగు తున్నాయన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కేంద్ర ప్రభు త్వంతో మాట్లాడి సమ స్యల పరిష్కారం కోసం చేస్తున్న కృషి ఎంతైనా అభినందనీయమన్నారు. 40 ఏళ్లుగా పెండింగ్ లో ఉన్న సమస్యలకు కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో ప్ మోక్షం లభిస్తున్నాయని తెలిపారు. ఈ కారిడార్ తో ఉత్తర తెలంగాణ మరింత అభివృద్ధి చెందు తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్ర మంలో కాంగ్రెస్ మౌలాలి డివిజన్ అధ్యక్షుడు పోతుల వినోద్ యాదవ్ , సీనియర్ నాయకులు సిలుముల కృష్ణ, ఫరూక్,నోరి.సత్యమూర్తి, శంకర్, మంద భాస్కర్ , ధరణ్ కుమార్, అలీ, తదితరులు పాల్గొన్నారు.

## పేకాట స్థావరం పై టాస్క్‌ఫోర్స్ పోలీసుల దాడులు

**మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి, మార్చి 07 (ప్రజా జ్యోతి):** నారాయణపేట జిల్లా మాగనూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని కొత్తపల్లి గ్రామ శివారులో కొంత మంది డబ్బులు పందెం పెట్టుకుని పేకాట ఆడుతుండగా టాస్క్‌ఫోర్స్ పోలీసులు దాడులు నిర్వహించి ముగ్గురు వ్యక్తుల పట్టుకొని వారి వద్ద నుండి 3,200/-,3 సెల్ ఫోన్స్,పేక ముక్కలు స్వాధీనం చేసుకుని పోలీస్ స్టేషన్లో అప్పగించడం జరిగింది. ఈ సందర్భంగా మగనూరు ఎస్సై యం.డి అబ్దుల్ ఖాదర్ మాట్లాడుతూ కొత్తపల్లికి చెందిన ముగ్గురు వ్యక్తులు పేకాట ఆడుతూ పట్టుపడిన వ్యక్తుల పై గేమింగ్ యాక్ట్ ప్రకారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేయడం జరుగుతుందని తెలిపారు.



## జామియా మసీదును ప్రారంభించిన ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి



**మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి, మార్చి 07 (ప్రజా జ్యోతి):** నారాయణపేట జిల్లా మక్తల్ మండలం జక్లేర్ గ్రామంలో ఉన్న జామియా మసీదు శిథిలావస్థకు చేరడంతో అట్టి మసీదును పునర్ నిర్మాణం చేసిన నూతన జామియా మసీదును ముస్లిం మత పెద్దలతో కలిసి ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు ఆధ్యాత్మిక చింతన పై వివరించారు. ఈ కార్యక్రమంలో మత పెద్దలు మౌలానా సయ్యు ద్ అలీ సాబ్,అబ్దుల్ నాసిర్, మౌలానా ఆఫీస్, సయ్యద్ షా,హైమద్ హుస్సేన్, అస్రఫీ,ఖాజీ షాబుద్దీన్,అబ్దుల్ కవి,జక్లేర్ మజీద్ కమిటీ, వివిధ ప్రాంతాలకు చెందిన ముస్లింలు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు




**చిన్నకోడూర్, మార్చి 7(ప్రజా జ్యోతి):** మండల పరిధి రామునిపట్ల జడ్పిహెచ్ఎస్ పాఠశాల ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానో పాధ్యాయురాలు రాజశ్రీ మాట్లాడుతూ మహిళలు అందరూ ఆర్థిక అభివృద్ధిగా ఎదగాలి హక్కులను సాధించు కోవాలి మనమందరం పురుషులతో సమానంగా పనిచేయాలి మన హక్కులను కాపాడుకోవాలని కొన్ని ఆడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయుల బృందం వనజ ,ఉ మారాణి, చంద్రశేఖర శర్మ ,బాలకృష్ణ రెడ్డి, తిరుపతి, పాల్గొన్నారు.

# మహా ఉత్సవాలకు శివాలయం ముస్తాబు

- తిగుల్‌లో మహాశివరాత్రి ఉత్సవాలకు పార్వతి పరమేశ్వర ఆలయం ముస్తాబు
- మూడు రోజుల పాటు ఘనంగా ఉత్సవాలు
-శనివారం అగ్నిగుండాలు, కల్యాణోత్సవం, బండ్ల ఊరేగింపు, అన్నదానం
- భక్తులకు అన్ని ఏర్పాట్లు పూర్తి





**జగదేవపూర్, మార్చి 7(ప్రజాజ్యోతి):** సిద్దిపేట జిల్లా జగదేవపూర్ మండల పరిధిలోని తిగుల్ గ్రామంలో పార్వతి పరమేశ్వర ఆలయం మహాశివరాత్రి ఉత్సవాలకు ముస్తాబు అయింది. ఆలయ నిర్వాహకులు జాతర ఉత్సవాలకు అన్ని ఏర్పాట్లు చేశారు. ఆలయానికి రంగులు వేసి గుడి చుట్టూ విద్యుత్ దీపాలు అలంకరించారు. అలాగే హనుమాన్ దేవాలయన్ని కూడా ముస్తాబు చేశారు. కోనేరు చూట్టూ ఉన్న ముళ్ల పోదలను తొలగించి భక్తులు స్నానాలు చేసే విధంగా పరిశుభ్రంగా తీర్చిదిద్ది నీటిని నింపారు. శుక్రవారం నుంచి ఆదివారం వరకు జాతర ఉత్సవాలు కోనసాగనున్నాయి.

**భారీ శివుడి విగ్రహం ఏర్పాటు**

ఆలయం ముందు దాత స్వర్గం వెంకట్ సహకారంతో భారీ శివుడి విగ్రహం ఏర్పాటు చేశారు. శివుడు గద్దపై కుర్చోని ఉండే విగ్రహాన్ని కల్యాణ మండపం ముందు ప్రతిష్టించారు. శిల్పి కళాకారులు విగ్రహాన్ని అక్కడే తయారుచేశారు. మహాశివరాత్రి రోజున శివుడి విగ్రహం ప్రతిష్టించి ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు.

**కార్యక్రమాల వివరాలు..**

మహాశివరాత్రి సందర్భంగా శుక్రవారం ఆలయంలో ఉదయం నుంచే అభిషేకాలు ప్రారంభం 8న సాయంత్రం దేవుడి ఎదురు కొల్లు ఊర్లో దండకలు వేయడం, చీర వేయుట - శనివారం తెల్లవారు జామున పార్వ పరమేశ్వర కల్యాణోత్సవం - కల్యాణం అనంతరం వీరభద్ర ప్రస్తాయం, అమ్మవారికి బలి ప్రదానం - ఆలయం ముందు అగ్ని గుండాలు ప్రవేశం, వీరభద్ర విజయం ఉదయం తొమ్మిది గంటలకు అమ్మవారికి ఒడిబియ్యం పోయుట సాయంత్రం ఎడ్లబండ్ల ఊరేగింపు, అమ్మవారికి చీర వేయుట సాయంత్రం నంది వాహన సేవ, రాత్రి భగవతం తదితర కార్యక్రమాలు

**పురాతన కోనేరు**

తిగుల్ గ్రామంలో ఎంతో చరిత్ర గల పార్వతి పరమేశ్వర ఆలయం ఉంది. కానీ అభివృద్ధికి మాత్రం నోచుకోవడం లేదు. ప్రతిసారి మహాశివరాత్రి రోజున ఆలయంలో వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తారు. సౌకర్యాలు సరిగా లేకపోవడం వల్ల భక్తులు పలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అలాగే ఆలయం ముందు ఉన్న కోనేరు అభివృద్ధికి అమాడ దూరంలో ఉంది. ప్రభుత్వం స్పందించి ఆలయ అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు

**జాతరకు ఏర్పాట్లు పూర్తి**

**రాజు, ఆలయ నిర్వహకులు**

మహాశివరాత్రి సందర్భంగా ఆలయంలో మూడు రోజుల పాటు ఘనంగా జాతర ఉత్సవాలు జరుగుతాయి. జాతర ఉత్సవాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని చర్యలు తీసుకున్నాం. ఆలయానికి రంగులు వేసి ముస్తాబు చేసినం. కల్యాణోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహిస్తాం.

## బషీరాబాద్ మండలంలో ధరణి స్పెషల్ డ్రైవ్‌లో అకస్మాత్తుగా తనిఖీ చేసిన రెవెన్యూ అడిషనల్ కలెక్టర్ లింగ్య నాయక్



**బషీరాబాద్ మార్చి07 ప్రజా జ్యోతి** బషీరాబాద్ మండల కేంద్రంలో తహసిల్దార్ కార్యాలయంలో గురువారం రోజు ధరణి స్పెషల్ డ్రైవ్ లో రెవెన్యూఅడిషనల్ కలెక్టర్ లింగ్య నాయక్, తాండూర్ ఆర్డీవో శ్రీనివాస్,అకస్మాత్తుగా కార్యాలయానికి చేరుకొని, ధరణి ఫైళ్లను పరిశీలించడం జరిగింది,212 ధరణి ఫైళ్లను కంప్లీట్ గా ఉన్నాయి, మిగతా ధరణికి సంబంధించిన ఏవైనా ఉంటే కలెక్టర్ కార్యాలయానికి పంపించి సరి చేసుకోవాలని అన్నారు. ఈ సందర్భంలో తహసిల్దార్ వెంకటేశం అడిషనల్ కలెక్టర్ కు కార్యాలయంలో రూమ్స్ చూయిస్తూ పైన పెచ్చులు ఊడిపోతున్నాయి వీటిని మరమ్మతులను చేయాలి లేదా డిస్మెంటల్ చేయాలని సబ్ కలెక్టర్ గారికి కోరడమైనది,ఈ కార్యక్రమంల తహసిల్దార్ వెంకటేశం, ఆర్ఐ రాకేష్, సీనియర్ అసిస్టెంట్, వెంకటేశం, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షుడిగా శ్రీధర్

**జగదేవపూర్, మార్చి 7(ప్రజాజ్యోతి):** బీజేవైఎం మండల అధ్యక్షుడిగా పార్టీకి చేసిన సేవను గుర్తించి నేడు బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షుడిగా గుర్రం శ్రీధర్ ను గురువారం బిజెపి జిల్లా అధ్యక్షులు మోహన్ రెడ్డి బీజేవైఎం జిల్లా అధ్యక్షులు నీలం దినేష్ నియామిస్తూ నియామకపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనకు సహకరించిన రాష్ట్ర, జిల్లా నాయకులకు స్థానిక మండల నాయకులకు , కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే పార్టీని మరింత ముందుకు తీసుకుపోవడానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు.

# ఎంపీ నిధులతో హైమస్ట్ లైట్లు ఏర్పాటు

- ఎంపీకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన గ్రామస్తులు

**ఝరసంగం, మార్చ్ 07( ప్రజా జ్యోతి న్యూస్)** మండల కేంద్రంలో ఎంపీ నిధులతో హైమస్ట్ లైట్లు ఏర్పాటు లక్ష రూపాయిల నిధులుతో గురువారము ప్రధాన చౌరస్తా వద్దా ఎంపీటీసీ రజినీ ప్రియ సంతోష్ పటేల్ ప్రారంభించారు. హైమస్ట్ ఏర్పాటు చేసినచో గ్రామస్తులు చౌరస్తా వాసులు ఎంపీని తన ప్రత్యేక నిధులతో ఏర్పాటు చేసినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి శ్రీనివాస్, అజరుద్దీన్, ఫైయస్, ఉల్లాస్ అజీమోద్దీన్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ ఫ్లెక్సీనీ చించిన వారి పై చర్యలు తీసుకోవాలి



**ఝరాసంగం, మార్చ్ 07( ప్రజా జ్యోతి న్యూస్ )**బీఆర్ఎస్ ఫ్లెక్సీని చించివేసిన వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. ఫ్లెక్సీని చించివేసిన వ్యక్తులపై కేసు నమోదు చేసి తగిన చర్యలు తీసుకోవాలని కోరుతూ గురువారం స్థానిక పోలీస్ స్టేషన్లో బీఆర్ఎస్ నాయకులు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గుర్తుతెలియని వ్యక్తులు పార్టీ అంటే గిట్టక ఫ్లెక్సీని చించి వేయడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. నిందితులను గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకునే వరకు ఉద్యమిస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ అధ్యక్షులు వెంకటేశం, మాజీ సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు జగదీశ్వర్, బీఆర్ఎస్ నాయకులు సంతోష్ కుమార్ పాటిల్, దేవిపుత్ర తదితరులు పాల్గొన్నారు.


# షేరిధామర్గిద్దలో సీసీ రోడ్ నిర్మాణ పనులు



**నాగల్గిద్ద మార్చ్ 07(ప్రజాజ్యోతి):** సంగారెడ్డి నాగల్గిద్ద మండల పరిధిలోని షేరిదామర్గిద్ద గ్రామంలో గురువారం సీసీ రోడ్ నిర్మాణ పనులను ఎంపీటీసీ పండరినాథ్ మరియు గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కుషాల్ రావ్ చింకోడే భూమి పూజ చేసి పనిని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు నవనాత్ చింకొడే, గ్రామ నాయకులు బస్వారాజ్ పాటిల్, గణపతి రావ్, హనుమంత్ రావ్, శరణప్ప , అంజిరెడ్డి, మారుద్రప్ప ,చంద్రకాంత్ టి.భద్రప్ప, టి.ఈరన్న, నసీర్ మియా, సూర్యప్రకాష్, ఓంకార్, ఖాజు మియ, తదితరులు పాల్గొన్నారు.

## కళ్ళకల్ గ్రామంలో శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి ఉత్సవాలు

**మనోహరాబాద్, మార్చ్ 07 ( ప్రజా జ్యోతి )** మండలంలోని శివరాత్రి పర్వదినాన శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి ఉత్సవాలు జరగనున్నాయి. కళ్ళకల్, గ్రామంలో శుక్రవారం, శివరాత్రి సందర్భంగా యాదవ సంఘం ఆధ్వర్యంలో శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి కళ్యాణోత్సవం శనివారం, మండలంలోని శివరాత్రి పర్వదినాన శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి ఉత్సవాలు జరగనున్నాయి. కళ్ళకల్, గ్రామంలో శుక్రవారం, శివరాత్రి సందర్భంగా యాదవ సంఘం ఆధ్వర్యంలో శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి కళ్యాణోత్సవం శనివారం, నాగవల్లి అగ్ని కుండాలు శివశక్తులతో బోనాలు ఆదివారం, కొండ పోచమ్మ అమ్మవారికి బోనాలు గౌరంగం వైభవంగా శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి ఉత్సవాలు జరుపుకోనున్నట్లు కళ్ళకల్, యాదవ సంఘం సభ్యులు తెలిపారు.



## సర్వం సిద్ధం: ఏడుపాయల జాతరకు అన్నీ ఏర్పాట్లు పూర్తి

### – అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు రమేష్









**మెదక్ జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి :** ఏడుపాయల జాతర ఆవరణలో ఏర్పాట్లను అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు రమేష్ సంబంధిత శాఖల అధికారులతో కలిసి గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏడుపాయల జాతరను అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లలో భక్తులకు ఎటువంటి లోటుపాట్లు లేకుండా శాఖలను సమన్వయం చేస్తూ సకల సౌకర్యాలు పూర్తి చేసినట్లు చెప్పారు.. ఈ జాతరకు రాష్ట్రం నుండే కాకుండా ఇతర రాష్ట్రాల నుండి సైతం భక్తులు తండోప తండోలుగా తరలి వస్తారని. ప్రతి ఏడాది భక్తుల తాకిడి పెరుగుతూనే వుంది. ఇప్పటికే 07 లక్షలకు పైగా భక్తులు దుర్గ భవాని మాతను దర్శించుకొనున్నట్లు ప్రాథమిక అంచనా వేసామని అన్నారు. భక్తుల తాకిడికి అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే అన్నీ ఏర్పాట్లు పూర్తిచేశామన్నారు సౌకర్యాలపై ప్రత్యేక దృష్టి సారించింది. జాతర నిర్వహణకు. త్రాగు నీరు, మరుగుదొడ్లు, అదనపు స్నాన ఘట్టాలు, , అంతర్గత రోడ్లు, వైద్యం, వసతి, పారిశుద్ధ్యం, నిరంతర విద్యుత్ సరఫరా, రహదారుల అభివృద్ధి , క్యూలైన్ ఏర్పాటు తదితర అనేక ఏర్పాట్లు గత జాతర అనుభవాలను పరిగణనలోకి తీసుకొని లోపాలను సరిదిద్దుకుంటు ఏర్పాట్లను విస్తృత పరిచారు. భక్తులకు సజావు దర్శనమే లక్ష్యంగా జిల్లా, రాష్ట్ర యత్రంగాలు ప్రత్యేక దృష్టి సారించి పక్కా ప్రణాళికతో జాతరకు ముందే అన్ని పనులు పూర్తి చేసి సిద్ధం చేశామని వివరించారు జాతరకులక్షల సంఖ్యలో బక్తులు వస్తున్న నేపథ్యంలో. పారిశుధ్యం పై జిల్లా యంత్రాంగం ప్రత్యేక చర్యలు తీసుకుంటోంది. పారిశుధ్య నిర్వహణకు కార్మికులను ఎర్పాటు చేసిందన్నారు. మేడారం లో శాంతి బద్రతల పరిరక్షణకు, జాతరలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ శాఖ పకడ్బందీ చర్యలు చేపట్టింది. వేల పోలీస్ సిబ్బందితో సిసి కెమెరాలు, జాతర పరిసర ప్రాంతాల్లో పార్కింగ్ స్థలాలను ఎర్పాటు చేసి ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ రమాదేవి ఆలయ కార్యనిర్వాహణాధికారి మోహన్ రెడ్డి చైర్మన్ బాలా గౌడ్, సంబంధిత ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వివేకానంద విద్యాలయంలో ఘనంగా మహిళా దినోత్సవం

**సిద్దిపేట టౌన్ ప్రజాజ్యోతి :** భారత్ నగర్ లోని వివేకానంద విద్యాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ యాళ భాస్కర్ రెడ్డి మహిళల గురించి వారి గొప్పతనం గురించి ఉపన్యాసం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రిన్సిపాల్ యాళ భాస్కర్ రెడ్డి, కరస్పాండెంట్ లిఖిత, మరియు ఉపాధ్యాయులు రత్నమాల, వాణిశ్రీ,జరీనా, శిరీష ,శివాని,అరుణ,మానుష తదితరులు పాల్గొన్నారు.

## ముదిరాజ్ సంఘం నూతన కమిటీ ఎన్నిక

**కోహెడ, మార్చి 07 (ప్రజా జ్యోతి)** సిద్దిపేట జిల్లా కోహెడ మండలం బస్వాపూర్ గ్రామంలో.. "ముదిరాజ్ సంఘం" సభ్యులు, పెద్దమ్మ తల్లి (అమ్మవారు) ఆశిస్సులతో నూతన కమిటీని గురువారం ఏకగ్రీవకంగా ఎన్నుకొన్నారు. (సంఘం పెద్దలు) అధ్యక్షులుగా.. తాడెం.కనకయ్య తండ్రి హమ్మయ్య ని, ని "సంఘం సభ్యులు" నియమించారు. ఎన్నికైన సందర్భంగా, సంఘం సభ్యులకు పలువురు అభినందనలు తెలిపారు.



## అనారోగ్యంతో మృతి చెందిన కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు

**నంగునూర్ ప్రజాజ్యోతి :** సిద్దిపేట జిల్లా నంగునూర్ మండలం నర్మెట గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు, కాంగ్రెస్ గ్రామ శాఖ ఉపాధ్యక్షుడు పొన్నాల గోపాల్ రెడ్డి అనారోగ్యం తో మృతి చెందారు. మృతునికి ఇద్దరు పిల్లలు ఉన్నారు



## పెండింగ్‌లో ఉన్న సిసిరోడ్ల పనులు త్వరితగతిన పూర్తి చేయాలి

### – జిల్లా కలెక్టర్ సి నారాయణ రెడ్డి



**వికారాబాద్ ప్రతినిధి, మార్చ్07 (ప్రజా జ్యోతి):** జిల్లా లో జరిగే సి సి రోడ్ల అభివృధి పనులు ఇప్పటివరకు 60 శాతం పనులు పూర్తి చేసుకున్నామని, మిగతా 40 శాతం పనులు కూడా పెండింగ్ ఉంచకుండా పూర్తి చేయాలనీ జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి అధికారులను ఆదేశించారు. గురువారం టెలి కాన్ఫరెన్సు ద్వార మాట్లాడుతూ జిల్లాలో జరిగే సి సి రోడ్ల నిర్మాణ పనులు పూర్తి అయిన వాటికీ ఎఫ్ టి ఓ జనరేట్ చేయాలనీ, ఎట్టి పరిస్టితిలో ఆగకుండా పనులు జరిగే లా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. ఉపాధి హామీ పనుల్లో కూలీల సంఖ్యను పెంచి గ్రామ పరిధి లోజరిగే ఉపాది హామీ పనులు పూర్తి చేసి లక్ష్యాలను చేరుకోవాలని ఆదేశించారు. టెలి కాన్ఫరెన్సు లో పంచాయతీరాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ లు డి ఇ లు సంబంధిత శాఖ అధికారులు పాల్గొన్నారు.

## విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారిన వేళా



**సిద్దిపేట రూరల్ ప్రజాజ్యోతి :** సిద్దిపేట అర్బన్ మండలంలోని రంగాధంపల్లి ఎంపీపీఎస్ పాఠశాలలో గురువారం స్వయంపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి ఒకరోజు పాఠ్యాంశాలు బోధించారు. ఇందులో విద్యార్థులు ఉపాధ్యాయులు మారినప్పుడు ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకున్నారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా విద్యాధికారిగా టీ.ప్రశాంత్, మండల విద్యాధికారిగా సిహెచ్ సృజన, ప్రధానోపాధ్యాయులుగా ఎస్ శ్రీజ వ్యవహరించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రజ్ఞా దేవి, భాగ్యలక్ష్మి, సంతోషలక్ష్మి, గణేశ్ పద్మ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

### రోడ్డు ప్రమాదంలో మరణించిన రాములు కుటుంబాన్ని

## పరామర్శించిన ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి



**బషీరాబాద్ మార్చి 07 ప్రజా జ్యోతి** బషీరాబాద్ మండలం కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు శంకరప్ప తమ్ముడు అల్లాపూర్ గ్రామానికి చెందిన రాములు నిన్న రాత్రి రోడ్డు ప్రమాదంలో మరణించిన విషయం తెలుసుకొని తాండూర్ ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి భుయ్యాని శ్రీనివాసరెడ్డి,తాండూర్ ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి మృతదేహానికి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలపడం జరిగింది, ఈ కార్యక్రమంలో కుటుంబీకులు శంకరప్ప, బంధుమిత్రులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## కనువిందు చేస్తున్న భూకైలాస్ ద్వాదశ జ్యోతిర్లింగాలు

- మహాశివరాత్రి నుంచి వారం రోజుల పాటు కన్నుల పండుగ
- వచ్చిపోయే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా
- నీటి కొలనులో లింగాలను దర్శించుకుంటూ స్వామివారి సన్నిధికి
- అందరినీ ఆకర్షించుకునే మహా శివుడి విగ్రహం
- భక్తులకు ప్రతిరోజు అన్నదానం





తాండూర్ మార్చి 7 ప్రజా జ్యోతి :- వికారాబాద్ జిల్లా తాండూర్ మండలం అంతారం తండాలో వెలసిన భూకైలాస్ ద్వాదశ జ్యోతిర్లింగాల ఆలయం కనువిందు కలిగిస్తుంది. 2001లో భూకైలాస్ ద్వాదశ జ్యోతిర్లింగాల దేవస్థానానికి పునాదులు వేశారు గ్రామానికి చెందిన వాసు పవర్ నాయక్,శంకర్ నాయక్ పవర్ లు. జిల్లాలోని మరిక్కడ లేని విధంగా ప్రత్యేక కనువిందును కలిగించే విధంగా ఏర్పాటు చేస్తారు. మహా శివరాత్రిని పురస్కరించుకొని తరలివస్తారు. అన్ని ప్రాంతాలకు చెందిన ప్రజలు స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. నీటి కొలనులో ప్రవేశిస్తూ లింగాలను దర్శించుకుంటూ స్వామి వారిని దర్శించుకోవడం పూర్వ జన్మ సుకృతమని భక్తులు భావిస్తున్నారు. పచ్చని చెట్ల తోరణాల స్వాగతం మధ్య కొలువు తీరిన జ్యోతిర్లింగాల మూర్తులను దర్శించుకునే భాగ్యం కలుగుతుంది. 65 అడుగుల భారీ శివుడి విగ్రహం, స్వామివారికి నిత్య పూజలతో పాటు అభిషేకాలు నిర్వహిస్తారు. శ్రీ రాఘవేంద్ర స్వామి దత్తాత్రేయ స్వామి, నవ దుర్గా విగ్రహాలు అంబ భవాని, దేవతలు దర్శనమిస్తారు.

## నవల్గా గ్రామంలో 10 లక్షల సిసి రోడ్ పనులు ప్రారంభించిన బషీరాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కలాల్ నర్సింలు గౌడ్



బషీరాబాద్ మార్చి 07 ప్రజా జ్యోతి బషీరాబాద్ మండలం నవల్గా గ్రామంలో గురువారం రోజుఎన్ఆర్ ఈజీఎస్10 లక్షల నిధులతో సిసి రోడ్డు పనులు బషీరాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కలాల్ నరసింహులు గౌడ్, సీసీ రోడ్డు పనులకు టెంకాయ కొట్టి పూజ చేయడం జరిగింది, ఈ సందర్భంలో కలాల్ నరసింహులు గౌడ్ మాట్లాడుతూ ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి అసెంబ్లీ ఎన్నికల్లో మాట ఇచ్చిన ప్రకారంగా ప్రతి గ్రామానికి అభివృద్ధి కొరకై నిధులు మంజూరు చేసినందుకు ఎమ్మెల్యేకు ప్రత్యేక ధన్యవాదాలు ఇంకా మరిన్ని నిధులు ఇచ్చి బషీరాబాద్ మండలాని అభివృద్ధి పథంలో నిల్పాలని కోరుకుంటున్నామని పేర్కొన్నారు, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కార్యకర్తలు జి రాజు, ఎస్ రాజు, లక్ష్మయ్య, భీమ్, సదానందం ,గౌరియప్ప, నందు, తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్మీడియట్ పరీక్షలో 9 మంది విద్యార్థులు డిబార్

- ఇంటర్మీడియట్ నోడల్ అధికారి ఎన్ శంకర్

వికారాబాద్ ప్రతినిధి,మార్చ్ 07(ప్రజా జ్యోతి): ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం పరీక్షలలో భాగంగా ఎనిమిదవ రోజు కుల్కచర్ల లోని రెండు పరీక్షా కేంద్రాలలో కాపీ చేస్తున్న 9 మంది విద్యార్థులను తెలంగాణ ఇంటర్ బోర్డు పరిశీలకులు డీబార్ చేసినట్టు జిల్లా ఇంటర్ నోడల్ అధికారి ఎన్. శంకర్ తెలిపారు. అయితే జనరల్ కోర్సులలో 5124 మంది విద్యార్థులకు గాను 5016 మంది విద్యార్థులు హాజరయ్యారు. అదేవిధంగా ఒకేషనల్ కోర్సులలో 1273 మంది విద్యార్థులకు గాను 1228 మంది విద్యార్థులు హాజరయ్యరని ఆయన తెలిపారు.



## ఎమ్మెల్సీల నియామకాన్ని హైకోర్టు తప్పు పట్టడం కాంగ్రెస్ పార్టీ నిర్ణయాలకు చెంపపెట్టు

- జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్



వికారాబాద్ ప్రతినిధి,మార్చి07(ప్రజా జ్యోతి): ఎమ్మెల్సీలు నియామకాన్ని హైకోర్టు తప్పు పట్టడం కాంగ్రెస్ పార్టీ నిర్ణయాలకు చెంప పెట్టు అని వికారాబాద్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ అన్నారు. గతంలో కేసీఆర్ ప్రభుత్వం గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీలుగా దాసోజు శ్రవణ్ తో పాటు కుర్రా సత్యనారాయణ లని నియమించడంతో గవర్నర్ తిరస్కరించి పెండింగ్ లో ఉంచడం జరిగింది. వారి స్థానంలో కాంగ్రెస్ ప్రభుత్వం నియమించిన కోదండరాం , మీర్ అమీర్ అలీఖాన్, అభ్యర్థులను ఖరారు చేయడంతో ఈ నిర్ణయాన్ని హైకోర్టు తప్పుబట్టడం జరిగింది. ఇది కాంగ్రెస్ ప్రభుత్వానికి చెంపపెట్టు లాంటిదని ఆయన అన్నారు.

## ఆరు మంది పేకాట రాయుళ్ల అరెస్ట్

- రూ 8వేల 60 నగదు స్వాధీనం
- వివరాలు వెల్లడించిన ఎస్సై విట్టల్ రెడ్డి



తాండూర్ మార్చి7 ప్రజా జ్యోతి :- తాండూరు మండలం గౌతాపూర్ గ్రామ సమీపంలో పేకాట ఆడుతున్న ఆరు మంది పేకాట రాయుళ్లను కరణ్ కోట్ పోలీసులు గురువారం అరెస్ట్ చేసినట్లు ఎస్సై విఠల్ రెడ్డి పేర్కొన్నారు. నమ్మదగిన సమాచారం మేరకు పోలీస్ కానిస్టేబుల్ అశోక్, ధన్ రాజ్ లు పరిశీలించగా ఓ వేప చెట్టు కింద ఆరుగురు వ్యక్తులు షేక్ రబ్బాని, ఈడిగి అశోక్, ఎండి షఫీయోద్దీన్,షేక్ ముర్తాజా,ప్రేమ్ కుమార్, ఎండి సలీం లను అరెస్టు చేసి కేసు నమోదు చేసి నట్లు ఎస్సై వివరించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ పేకాట మట్కాలాంటి జూదంకు పాల్పడితే అట్టి వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## కొడంగల్ నూతన సీఐగా బాధ్యతలు చేపట్టిన శ్రీధర్ రెడ్డి

కొడంగల్ ఫిబ్రవరి 7 ప్రజా జ్యోతి న్యూస్: కొడంగల్ సీఐగా శ్రీధర్ రెడ్డి గురువారం బాధ్యతలు చేపట్టారు. ఇంతకుముందు కొడంగల్ సీఐగా పని చేసిన రాములు హైదరాబాద్లోని టప్పాచపుత్ర పోలీస్ స్టేషన్ కు బదిలీ కావడంతో సంగారెడ్డి టౌన్ పోలీసు స్టేషన్లో పని చేస్తున్న శ్రీధర్ రెడ్డి కొడంగల్ సీఐగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా నూతన సీఐ శ్రీధర్ రెడ్డికి ఎస్సై భరత్ రెడ్డి పూల మొక్క బహుకరించి శుభాకాంక్షలు తెలియజేశారు. నూతన సీఐ శ్రీధర్ రెడ్డికి పలువురు శుభాకాంక్షలు తెలియజేశారు.



## ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డికి సన్మానం

- మర్యాదపూర్వకంగా కలిసిన గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ

హైదరాబాద్, మార్చి 07 (ప్రజా జ్యోతి) : గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ గాంధీ జ్ఞాన ప్రతిష్ఠ ఆధ్వర్యంలో ప్రెస్ అకాడమీ చైర్మన్ తెలంగాణ కల్వే కోలన్ శ్రీనివాస్ రెడ్డిని గురువారం బషీర్బాగ్ ప్రెస్ క్లబ్ లో గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యానాల ప్రభాకర్ రెడ్డి బృందం మర్యాద పూర్వకంగా కలిసింది. ఈ సందర్భంగా గాంధీ సంస్థల ప్రతినిధులు చేనేత శాలువాలతో సత్కరించి జ్ఞాపికను అందించి అభినందనలు తెలిపారు. అనంతరం గాంధీజీ ప్రతిపాదించిన ఏకాదశి సూత్రాలు, సామాజిక మహా పాపాలు, ఐక్యరాజ్యసమితి 17 సుస్థిర అభివృద్ధి లక్ష్యాలపై చైర్మన్ డాక్టర్ గున్నా రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా అవగాహన కల్పిస్తున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ సభ్యులు, ప్రముఖ సంఖ్యా శాస్త్రవేత్త ఎనుగుల వెంకటరెడ్డి, కే.సుభాష్ చంద్ర, వై.చైతన్య, కే.శేఖర్, ఎన్జీవో ఏ.శంకర్ రెడ్డి, వై.శివ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.



# న్యాయ విద్య ఉన్నతమైనది

- భాస్కర్‌లా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వెంకట శ్రీకాంత్
- భాస్కర్‌లా కళాశాలలో ఘనంగా ఫ్రెషర్స్ పార్టీ




**చేవెళ్ల మార్చి 07(ప్రజా జ్యోతి):** చేవెళ్ల నియోజకవర్గం మొయినాబాద్ మండల పరిధిలోని భాస్కర్ లా కళాశాల లో ద్వితీయ సంవత్సర విద్యార్థులు నూతన విద్యార్థులకు ఫ్రెషర్స్ పార్టీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు గా జె బీ ఐ టీ అకాడమిక్ డైరెక్టర్ ప్రొఫెసర్ సీ హెచ్ సంజయ్ బి ఎల్ సీ చీఫ్ అడ్మిషన్ ఆఫీసర్ వసంత శోభ,భాస్కర్ లా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వెంకట శ్రీకాంత్ ఫార్మసీ ప్రిన్సిపల్ డాక్టర్ ఎ శ్రీనివాస్ చీఫ్ హెచ్ ఆర్ డాక్టర్ కె ఆర్ కె రావు సీనియర్ అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ యుగెందర్ బీ ఈ సీ ప్రిన్సిపల్ డాక్టర్ పట్నాయక్ లు హాజరయ్యారు. ఈ సందర్భంగా భాస్కర్ లా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వెంకట శ్రీకాంత్ మాట్లాడుతూ... సమాజం లో న్యాయ విద్య ఎంతో ఉన్నతమైనది అని,న్యాయ వ్యవస్థ న్యాయ విద్య గురించి ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఎంతో మంది గొప్ప గొప్ప లాయర్లు సమాజానికి ఎంతో సేవ చేస్తున్నారు అలాంటి వారిని మీరు ఆదర్శంగా తీసుకుని ఉన్నతమైన స్థానాలకు చేరుకుని సమాజ సేవ లో భాగ్యస్వాములు కావాలని అన్నారు. న్యాయ విద్య అంటే ఏదో ప్యాషన్ కోసం చేసేది కాదనీ సమాజంలో అతి ముఖ్యమైన పిల్లర్ న్యాయ వ్యవస్థనే అని ఆయన లా విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ కార్యక్రమం లో సెకండ్ ఇయర్ విద్యార్థులు సురేష్ రెడ్డి, ఉజ్వల, రవీందర్ రెడ్డి, శేఖర్, తెలుగు శ్రీనివాస్, ఇలియాస్, సురేష్, సీతారామరాజు, మొదటి సంవత్సరం విద్యార్థులు రవికుమార్,విజయ్ బాబు, పద్మజ, రమ్య, శివ, పూజిత, వసుందర, పావని, నమ్రత, సాయి కృష్ణ, మాణిక్యం తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా నారాయణ పాఠశాల వార్షికోత్సవం

- విద్యార్థిని, విద్యార్థులు చదువులోనే కాకుండా అన్ని రంగాలలో రాణించాలి
- ఏసిపి హనుమంతరావు, ఏజీఎం వేణుగోపాలరావు




**కూకట్ పల్లి, మార్చి 07 (ప్రజా జ్యోతి) :** ప్రతి ఒక్క విద్యార్థిని, విద్యార్థులు చదువులోనే కాకుండా అన్ని రంగాలలో రాణించి భారతదేశానికి వన్నె తీసుకురావాలని బాలానగర్ ఏసిపి హనుమంతరావు, నారాయణ స్కూల్ ఏజీఎం వేణుగోపాలరావు అన్నారు. కూకట్ పల్లి సర్కిల్ వివేకానంద నగర్, మాధవరం కాలనీ లోగల నారాయణ పాఠశాల వార్షికోత్సవ వేడుకలు ప్రధానోపాధ్యాయురాలు ఆధ్వర్యంలో గురువారం ఆశోక గార్డెన్ లో ఘనంగా జరిగాయి. ఈ వార్షికోత్సవ వేడుకలకు, బాలానగర్ ఏసిపి హనుమంతరావు, కూకట్ పల్లి నారాయణ స్కూల్ విద్యాసంస్థల ఏజీఎం వేణుగోపాలరావు ముఖ్యఅతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు, వ్యాసరచన పోటీలు, నృత్య ప్రదర్శన తో పాటు అనేక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు చేపట్టిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రతి ఒక్కరిని ఎంతగానో ఆకర్షించాయి. విద్యార్థులు విద్యతో పాటు సాంస్కృతిక కార్యకలాపాలు, క్రీడ రంగాలలో రాణించి ఇటు దేశానికి పేరు తెచ్చే విధంగా ప్రతి ఒక్కరూ కృషిచేసి ఉన్నత శిఖరాలను అధిరోహించాలనిఅన్నారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థుల ను పాఠశాల నిర్వాహకులు వె-ుమెంటోలు అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులతో పాటుగా విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# కన్నుల పండువగా శ్రీ లక్ష్మీనరసింహస్వామి కల్యాణోత్సవం






**(ప్రజా జ్యోతి మార్చ్07తలకొండపల్లి)** తలకొండపల్లి మండల పరిధిలోని వెల్జాల్ గ్రామంలో వేదాద్రి గుట్టపై కొలువైన శ్రీ లక్ష్మీనరసింహస్వామి కల్యాణోత్సవం గురువారం అంగరంగ వైభవంగా కనుల పండుగగా జరిగింది. ఈ కళ్యాణోత్సవానికి ఆలయ నిర్వాహకులు విశాల వసతులు ఏర్పాటు చేశారు. ప్రతి ఏటా స్వామివారికి వార్షిక బ్రహ్మోత్సవాలు వైభవంగా నిర్వహిస్తుంటారు. దాతల సహకారంతో దాదాపు రూ.4 కోట్లతో నిర్మించిన ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా నవ నరసింహ విగ్రహాలు, గణపతి, సుబ్రహ్మణ్యస్వామి, గరుత్మంతుడు, ఆదిశంకరాచార్యుల విగ్రహాలను ప్రతిష్ట కార్యక్రమాలు నిర్వహించారు. స్వామివారి కళ్యాణోత్సవానికి ఆలయాన్ని రంగురంగుల విద్యుత్ దీపాలు పుష్పలతో, పచ్చటి తోరణాలతో అందంగా అలంకరించారు. ఆలయ ప్రాంగణంలో కళ్యాణమండపం ఏర్పాటుచేసి లక్ష్మీనరసింహస్వామి ఉత్సవ విగ్రహాలను పట్టు వస్త్రాలు ధరించి మంటపానికి తీసుకొచ్చారు. వేద పండితులు మంత్రోచ్ఛరణలతో మంగళ వాయిద్యాలతో ఆలయ వేద పండితులు గూడా యాదగిరి నరసింహ శర్మ గూడా శ్రీనివాస్ మూర్తి శాస్త్రి ఆధ్వర్యంలో మాజీ సర్పంచ్ సంగీత శ్రీనివాస్ యాదవ్ దంపతులు కళ్యాణంలో కూర్చుని స్వామి వారి కల్యాణాన్ని ఘనంగా జరిపించారు వేదాద్రి లక్ష్మి నరసింహ స్వామి ఆలయ అభివృద్ధికి 1,00,116 ఒక లక్ష నూట పదహారు రూపాయలు మాజీ సర్పంచ్ సంగీత శ్రీనివాస్ యాదవ్ అందజేశారు ఈ కల్యాణోత్సవానికి ముఖ్య అతిథులుగా కల్వకుర్తి ఎమ్మెల్యే కాశిరెడ్డి నారాయణరెడ్డి హాజరయ్యారు. కళ్యాణాన్ని తిలకించి స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు వారిని శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కళ్యాణోత్సవానికి మహిళలు, భక్తులు సమీప గ్రామాలతో పాటు మహబూబ్నగర్, నాగర్ కర్నూల్ జిల్లాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో కళ్యాణానికి హాజరై కళ్యాణాన్ని తిలకించి స్వామి వారిని దర్శించుకున్నారు. అనంతరం భక్తులకు తలకొండపల్లి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు డోకూర్ ప్రభాకర్ రెడ్డి రామకృష్ణాపురం శతాబ్ది టౌన్షిప్ అధినేత కాసుల శ్రీనివాస్ రెడ్డి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి ఉప్పల వెంకటేష్,బి ఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు తలకొండపల్లి మాజీ ఎంపీపీ సీఎల్ శ్రీనివాస్ యాదవ్,సింగల్ విండో చైర్మన్ గట్ల కేశవరెడ్డి ,బీఆర్ఎస్ నాయకులు తిరుమణి శ్రీశైలం గౌడ్,ఎంపీటీసీ అంబాజీ, సింగల్ విండో వైస్ చైర్మన్ కూన రవికుమార్,మాజీ ఉపసర్పంచ్ అజిజ్, నాయకులు ,విష్ణువర్ధన్, అశోక్ గుప్త,గోపాలకృష్ణ, వెంకట్ రెడ్డి,కిషన్ రావు, యాదగిరి,కృష్ణయ్య గౌడ్, అశోక్, వెంకట్ రెడ్డి, శ్రీను, మారుతీ,మణికంత, విజయ్ కుమార్,సంతోష్, రాజు,భాస్కర్,హరిప్రసాద్, శ్రీరాములు, సాయి, రాధాకృష్ణ,వెంకటరెడ్డి, యాదగిరి,అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పనులను పరిశీలించిన ఎంపీడీఓ



**యాచారం, మార్చి 07 (ప్రజాజ్యోతి):** ఉపాధి హామీ పనులు నిర్వహించే కూలీలు పని ప్రదేశంలో ఏ సమస్యలున్న సంబంధిత అధికారుల దృష్టికి తేవాలని ఎంపీడీవో నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. నల్లవెల్లిలో గురువారం ఉపాధి హామీ పథకంలో కూలీలు నిర్వహిస్తున్న పనులు, కంపోస్టు షెడ్డు, పంచాయతీ రికార్డులను ఎంపీడీవో పరిశీలించారు. ఉపాధి హామీ కూలీలు 100 రోజుల పనిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గ్రామస్తులు పంచాయతీ సిబ్బంది ద్వారా ఎప్పటికప్పుడు చెత్తను సేకరించడంలో సహకరించాలని పేర్కొన్నారు. అనంతరం పంచాయతీ కార్యాలయంలో రికార్డులను పరిశీలించి రికార్డులను ఎప్పటికప్పుడు సక్రమంగా పొందుపరచాలని సూచించారు.

# మహాశివరాత్రి సందర్భంగా కొనగట్టు శివాలయం ముస్తాబు



**చేవెళ్ల మార్చి 07(ప్రజా జ్యోతి):** మహా శివరాత్రి పండుగ పురస్కరించుకుని చేవెళ్ల కొనగట్టు శ్రీ శ్రీ శ్రీ భ్రమరాంబ సమేత మల్లిఖార్జున స్వామి వారి ఆలయం ముస్తాబు అవుతుంది. నేడు ఉదయం ఆరు గంటల నుండి 12 గంటల వరకు స్వామి వారికి అభిషేకాలు అర్చనలు ఉంటాయనీ ఆలయ అర్చకులు తెలిపారు. అలాగే సాయంత్రం నాలుగు గంటలకు శివ పార్వతుల కళ్యాణం నిర్వహించబడుతుంది. ఉపవాసంతో వచ్చే భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నట్లు ఆలయ కమిటీ తెలిపింది. ఆలయంలో జరిగే అభిషేకాలకు అలాగే శివ పార్వతుల కళ్యాణం మహోత్సవాన్ని తిలకించడానికి మహా శివరాత్రి రోజున భక్తులు పెద్ద సంఖ్యలో హాజరవ్వాలని భక్తులను విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా అర్ధరాత్రి స్వామి వారికి లింగోద్భవ అభిషేకాలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు.

## ప్రతి నియోజకవర్గానికి ఒక వృద్ధాశ్రమం ఏర్పాటుకు చర్యలు

- రాష్ట్ర పంచాయతీరాజ్, స్త్రీ, శిశు సంక్షేమం, గిరిజన అభివృద్ధి శాఖ మంత్రి ధనసరి అనసూయ
- జనగామలో నూతన మహిళా వృద్ధాశ్రమం ప్రారంభం



**జనగామ,మార్చి 07( ప్రజాజ్యోతి):-** జిల్లాలోని శామిర్పేట్ వద్ద కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 3.20 ఎకరాల్లో 15 కోట్లతో నిర్మించిన మహిళా వృద్ధాప్య ఆశ్రమాన్ని (రుద్రమ దేవి ఓల్డ్ ఏజ్ హెూం సొసైటీని) గురువారం రాష్ట్ర పంచాయతీరాజ్, స్త్రీ, శిశు సంక్షేమం, గిరిజన అభివృద్ధి శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క), జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేశ్ కుమార్, ఫౌండేషన్ చైర్ పర్సన్ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, లక్ష్మి, తదితరులు ప్రారంభించారు. అనంతరం కోమటిరెడ్డి సుశీలమ్మ విగ్రహాన్ని మంత్రి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడారు. ప్రతి నియోజకవర్గానికి ఒక వృద్ధాశ్రమాన్ని ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. పెద్దవాళ్ళు పసి పిల్లలతో సమానమని, వారి ఆలన పాలన చుసోవల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఎంతో ఉందన్నారు. వాళ్ళు లేకుంటే మనం లేమని అన్నారు. ఈ విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తుపెట్టుకుంటే ఇలాంటి ఆశ్రమాల అవసరం మనకి రాదని అన్నారు. ప్రభుత్వం వృద్ధులకు అండగా ఉంటుందని తెలిపారు. అలాగే నీటిని అందిస్తామని చెప్పారు. మహిళలు ఆర్థికంగా ఎదగాలని ఆకాంక్షించారు. అదే విధంగా మహిళా సంఘాల బలోపేతానికి ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తోందని తెలిపారు. ఈ రుద్రమ దేవి సొసైటీ మనందరికీ ఆదర్శమని అన్నారు. మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ కార్యక్రమాలను ఆరు గ్యారెంటీలతో రూపకల్పన చేసిందన్నారు. తొలి విడతగా ఆర్టీసీ బస్సు ఉచిత ప్రయాణానికి, 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు, 500 రూపాయలకు గ్యాస్ సిలిండర్ లభించేలా చర్యలు తీసుకుంటున్నామని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో డోర్నకల్ శాసనసభ్యులు, రాష్ట్ర ప్రభుత్వ విప్ రామచంద్రు నాయక్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య, పాలకుర్తి, శాసనసభ్యులు యశశ్విని రెడ్డి, రాణి రుద్రమ్మ మహిళా సొసైటీ సీఈవో కవిత రెడ్డి, డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాపరెడ్డి, వివిధ శాఖల అధికారులు, పాత్రికేయులు, తదితరులు పాల్గొన్నారు.

## రేపు ఖనిలో మెగా జాబ్ మేళా

- కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షులు బొంతల, పట్టణ అధ్యక్షులు తిప్పారపు




**గోదావరిఖని, మార్చి 7 (ప్రజా జ్యోతి)** గోదావరిఖని జవహర్ లాల్ నెహ్రూ స్టేడియం లో శుక్రవారం య-ువజన క్రీడా శాఖా ఆధ్వర్యంలో మెగా జాబులు మేళా నిర్వహిస్తున్నట్లు కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షులు బొంతల రాజేష్ ,పట్టణ అధ్యక్షులు తిప్పారపు శ్రీనివాస్ తెలిపారు. గురువారం గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. నిరుద్యోగ సమస్యను నిర్మూలించి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలని సదుద్దేశంతో ఈ జాబ్ మేళాను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. 18 నుంచి35 సంవత్సరాల వయసు, టెన్త్ క్లాస్, ఇంటర్, డిగ్రీ ,పిజి తోపాటు చదువు లేని వారు కూడా ఉద్యోగాలకు అర్హులని చెప్పారు. 65 కంపెనీల నుంచి ప్రతినిధులు వస్తున్నారని, 80 స్టాల్స్ లలో ఇంటర్వ్యూలు నిర్వహిస్తారని పేర్కొన్నారు. ఈ జాబ్ మేళాలో 5000 ఉద్యోగాలు ఉన్నాయని వెల్లడించారు. హెచ్ఆర్ హెల్ప్ లైన్ కోసం 8886711991 అభ్యర్థుల కోసం 7288921431 నంబర్లు అందుబాటులో ఉన్నాయని ఈ నెంబర్లలో సంప్రదించాలని విజ్ఞప్తి చేశారు. రామగుండం పారిశ్రామిక ప్రాంతంలోని ఆసక్తిగల అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, నేరుగా స్టేడియంలో బయోడేటా తో హాజరు కావాలని కోరారు. విలేకరుల ఈ సమావేశంలో నాయకులు బొమ్మక రాజేష్, యుగేందర్ ,సింహాచలం , మాలేం మధు, శేఖర్, శ్యామ్ సుందర్ పాల్గొన్నారు.

## ప్రారంభమైన పాలకుర్తి సోమన్న మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు

- నూతన ఉత్సవ కమిటీ ప్రమాణస్వీకారం
- జాతర ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి









**పాలకుర్తి, మార్చి 07(ప్రజాజ్యోతి):-** స్వయంభూ శ్రీ చండిక సమేత సోమేశ్వర లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో జరిగే మహాశివరాత్రి జాతర(పాలకుర్తి సోమన్న జాతర) బ్రహ్మోత్సవాలు గురువారం ఘనంగా ప్రారంభమయ్యాయి. జాతర ఏర్పాట్లను ఎమ్మెల్యే యశస్విని రెడ్డి స్వయంగా పరిశీలించి అధికారులకు తగు సూచనలు చేశారు. అనంతరం ఆలయ ఉత్సవ కమిటీ ప్రమాణస్వీకారం జరిపారు. సభ్యులను అభినందించారు. ఈ సందర్భంగా మహాశివరాత్రి జాతరకు విచ్చేయు భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా చూడాలని ఈవోని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల పార్టీ అధ్యక్షుడు గిరగాని కుమార స్వామి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు అన్నీ రంగాలలో రాణించాలి

- మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మి రాజమల్లు



**సుల్తానాబాద్ మార్చ్ 7( ప్రజా జ్యోతి)** మహిళలు అన్నీ రంగాలలో రాణించాలని మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మి రాజమల్లు అన్నారు. గురువారం మండల కేంద్రంలోని శ్రీ చైతన్య పాఠశాలలో ముందస్తుగా మహిళా దినోత్సవ వేడుకలను నిర్వహించారు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన చైర్ పర్సన్ మాట్లాడుతూ ప్రస్తుత పోటీ ప్రపంచంలో మహిళలు అన్ని రంగాలలో రాణించేలా ఉన్నారని అందుకు అనుగుణంగా ముందుకు రావాలని ఆకాశాన్ని సైతం తాకే దూడ సంకల్పంతో మహిళలు ఉన్నారని ప్రస్తుతం ప్రతి రంగంలో మహిళలు రాణిస్తున్నారని రానున్న రోజుల్లో మరిన్ని రంగాలలో రాణించే విధంగా కృషి చేయాలన్నారు అనంతరం మహిళలకు నిర్వహించిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు కిట్టి పార్టీ కార్యక్రమాలలో మహిళలు పాల్గొని ఉల్లాసంగా ఉత్సాహంగా గడిపారు అనంతరం వారిని ప్రోత్సహించి వారికి బహుమతులు అందించారు ఈ కార్యక్రమంలో వైస్ చైర్ పర్సన్ బిరుదు సమత కృష్ణ పాఠశాల ప్రిన్సిపాల్ మమత ఇంచార్జ్ రాధిక పిపిటి ఇంచార్జ్ మానస లతోపాటు మహిళలు ఉపాధ్యాయినీలు పలువురు పాల్గొన్నారు.

## కళ్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ

**బీరుపూర్, మార్చి 7 (ప్రజాజ్యోతి):** బీరుపూర్ మండల కేంద్రంలోని రైతు వేదికలో మండలానికి చెందిన 46 మంది లబ్ధిదారులకు మంజూరైన 46 లక్షల రూపాయల విలువగల కళ్యాణలక్ష్మి చెక్కులను ఎమ్మెల్యే సంజయ్ కుమార్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మసర్తి రమేష్ మండల, గ్రామ, ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు, మహిళలలు, తదితరులు పాల్గొన్నారు.

